1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | ఫిబ్రవరి 28, 2024 | www.navatelangana.com

శ్రీ సాయిటెక్నో స్కూల్‌లో నేషనల్ సైన్స్‌డే

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని హౌసింగ్ బోర్డు శ్రీ సాయి టెక్నో స్కూల్లో మంగళవారం సైన్స్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వతహాగా తయారుచేసిన సైన్సు ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సైన్సును ఇష్టంతో మేధాశక్తితో క్రియేటివిటీ సైంటిఫిక్ ఆలోచనలతో ఎదగాలన్నారు. దేశానికి ముఖ్యంగా మన మిర్యాలగూడకు మంచి పేరు తేవాలని కోరారు. సైన్స్ ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థులు అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, వరలక్ష్మి, సత్యవతి, పుష్పమ్మ ఉమా, కవిత, లావణ్య, సౌమ్య, అనుష, విజయలక్ష్మి, ఫర్హానా, రవి, వెంకటేశ్వర్లు, రఫీ, అనిల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నల్లగొండ సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.శివరాంరెడ్డిని మంగళవారం ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బోయిని మహేష్, గిరి, రాజు, యల్లాచారి, లెనిన్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



నిమిషం నిబంధన మర్చిపోవద్దు!

- నేటి నుండి ఇంటర్ పరీక్షలు
- 50 కేంద్రాలు.. 32 892 మంది విద్యార్థులు
- అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలి
- హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని పరీక్ష రాయవచ్చు
- ఈసారి ఉత్తమ ర్యాంకు ను ఆశిస్తున్నాం
- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రునాయక్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రశాంత వాతావరణంలో ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేశాం. నిమిషం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. ఉదయం 9 గంటల తర్వాత లోనికి అనుమతి ఉండదు. ఈ సారి సీఎస్, డీవోలకు సైతం పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదు. కాపీయింగ్ నిరోధానికి చర్యలు తీసుకుంటున్నాం. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల మధ్య ప్రశ్న పత్రాలు సీలు తెరిచేలా ఏర్పాట్లు చేశాం. అని జిల్లామాధ్యమిక విద్యాధికారి దస్రు నాయక్ వెలడించారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో పరీక్షల ఏర్పాట్లపై డీఐఈవోతో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ.

జిల్లాలో ఇంటర్ పరీక్షలకు చేసిన ఏర్పాట్లను వివరించండి?

జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు కలిపి మొత్తం 50 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఇందులో 32892 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారు.మొదటి సంవత్సరం విద్యార్థులు 12707 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 12741 మంది, ఒకేషనల్ కోర్సు విద్యార్థులు మొదటి సంవత్సరంలో 5147, ద్వితీయ సంవత్సరంలో 2300 మంది ఉన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాం. పరీక్ష సమయంలో విద్యుత్తు సరఫ లో అంతరాయం లేకుండా చూడాలని ఇప్పటికే విద్యుత్తు శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగునీటి సదుపాయం, డ్యూయల్ డెస్కులు (బెంచీలు), ప్రతిసెంటర్‌కు ఒక ఏఎన్ఎం ను ఏర్పాటు చేశాం.

రవాణాపరంగా ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నారా?

పరీక్షాకేంద్రాలు ఉన్న మార్గంలో పరీక్షల సమయంలో బస్సులు నడపాలని కలెక్టర్ సూచించారు. మారుమూల కేంద్రాల నుంచి పరీక్ష కేంద్రాలకు చేరేలా బస్సు సౌకర్యం కల్పించనున్నాం.

కొన్ని ప్రయివేట్ కళాశాలలో ఫీజు చెల్లిస్తేనే హాల్‌టికెట్ ఇస్తామనే ఫిర్యాదులు వస్తున్నాయి?

హాల్ టికెట్ ఇచ్చేందుకు ఫీజులతో సంబంధం లేదు. కళాశాలకు వెళ్లకున్నా విద్యార్థులే అంతర్జాలం నుంచి నేరుగా https:///tsbie.cgg.gov.in వెబ్ సైటు నుంచి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.దీనిపై సంబందిత కళాశాల ప్రిన్సిపాల్ సంతకం,ఇతరత్రా ఏమీ లేకుండా పరీక్ష రాయడానికి అనుమతిస్తాం.

మాస్‌కాపీయింగ్ నిరోధానికి తీసుకుంటున్న చర్యలేంటి?

ప్రతి కేంద్రానికి సీఎస్, డీవోను ఏర్పాటు చేశాం. పరీక్షల నిరంతర పర్యవేక్షణ కోసం హైపవర్ కమిటీ, ముగ్గురు సభ్యు లతో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు. ఇద్దరు సభ్యులతో కూడిన మరో రెండు సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశాం. బందోబస్తుకు ప్రతి కేంద్రం వద్ద ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు ఉంటారు. ప్రశ్నపత్రంసీల్‌ను సీసీకె మెరాల నడుమే తీయాలనే ఆదేశాలున్నాయి. దానికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశాం.

కేంద్రాల్లో సీఎస్, డీవోలకు మొబైల్ అనుమతి ఉందా?

ఈసారి సీఎస్, డీవోలకూ పరీక్ష కేంద్రాల్లో మొబైల్‌ఫోన్ అనుమతి నిషేధంచింది.పరీక్షలకు సంబంధించి ఏదైనా సమస్యలు ఎదురైతే బోర్డుకు సమాచారం ఇచ్చేందుకు సీఎస్‌కు ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు అవకాశం కల్పించారు. విద్యార్థుల గైర్హాజరు వివరాలను సైతం ఈసారి ఓఎంఆర్ బార్కోడ్ స్కాన్ చేసి ఆన్లైన్లో పంపించాలి. అందుకోసం డీవోలకు 11:30 గంటల తర్వాత ఉపయోగించుకునే అవకాశం ఉంది.

జిల్లాలో ఎలాంటి ఫలితా లను అంచనా వేస్తున్నారు? విద్యా ర్థులను ఎలా సన్నద్ధం చేశారు?

కిందటిసారి రాష్ట్రస్థాయిలో 5వ స్థానంలో నిలిచాం. ఈసారి విద్యార్థులకు నిత్యం స్లిప్‌టెస్టులు పెట్టి వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. డిసెంబర్ వరకు సిలబస్ పూర్తి చేసి జనవరి నుంచి నిత్యం ప్రత్యేక తరగతులు నిర్వహించాం. పరీక్షల్లో ప్రశ్నలు వస్తాయన్న దానిపై ప్రత్యేకనోట్స్ ఇచ్చి సాధన చేయంచాం.గతంకంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని భావిస్తున్నాం.విద్యార్థులు ఏదైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 7730866961ను సంప్రదించాలి.పరీక్షల్లో ఒత్తిడికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 14416కు కాల్ చేయవచ్చు.

చివరగా విద్యార్థులకు మీరు ఇచ్చే సూచన?

విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలి.ఉత్తమఫలితాలు సాధించి జిల్లాకు మంచిపేరు తేవాలి.

పట్టణంలో ఆగిన రోడ్డు విస్తరణపనులు వెంటనే చేపట్టాలి

- నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి
- విలీన, శివారుప్రాంతాల్లో హోల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీని రద్దు చేయాలి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

పట్టణంలో పెద్దగడియారం నుండి పెద్దబండ వరకు, డీఈఓ ఆఫీసు నుండి కలెక్టరేట్ వరకు ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు.పట్టణంలో ఎన్నికల సందర్భంగా ఆగిన రోడ్డు విస్తరణ పనులను తిరిగి చేపట్టకపోవడంతో రోడ్లపై కంకర, గుంటలు, దుమ్ము ధూళి డ్రయినేజీనీటితో అస్తవ్యస్తంగా తయారై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.వెంటనే ఆగిన పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వడానికి చర్యలు చేపట్టాలని కోరారు. మున్సిపాలిటీ వారు నిర్వాసితులకు టీడీఆర్ ద్వారా నూతన భవన నిర్మాణ అనుమతులు ఎలాంటి ఫీజు లేకుండా ఇస్తామని చేసిన వాగ్దానం చేసినా ఎక్కడా అమలు జరగడం లేదన్నారు.వెంటనే నిర్వాసితులకు టీడీఆర్ సర్టిఫికెట్లు ఇవ్వాలని, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం స్థలమిచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 డబుల్ బెడ్రూమ్ ఇండ్ల దగ్గర అసంపూర్తిగా ఉన్న రోడ్లు, విద్యుత్, డ్రయినేజీ, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేసి లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారులకు స్వాధీనపరచాలని కోరారు.సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ నల్గొండ పట్టణ విలీన, శివారు ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా నిర్మాణమైన కాలనీలలో, గ్రామకంఠం భూములలో నిర్మించుకున్న ఇండ్లకు మున్సిపాలిటీ వారు ఇంటి యజమాని పేరు లేకుండా హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని ఇస్తున్న ఇంటి పన్ను నోటీసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2023-24 సంవత్సరానికి ఇంటి యజమాని పేరుతో డిమాండ్ నోటీసు ఇవ్వాలన్నారు. గతంలో పార్టీ తరఫున చైర్మెన్, కమిషనర్‌లకు విజ్ఞప్తి చేశామన్నారు.దానిపై వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి,అద్దంకి నర్సింహ పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలకు నీరందించాలి

- రాష్ట్ర ప్రభుత్వం కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికి టికెటిచ్చినా సహకరిస్తా
- నా కుమారునికి ఎక్కడి నుంచి టికెట్ ఇచ్చినా పోటీకి సిద్ధం
- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండటౌన్

ఎండుతున్న పంటలకు ప్రభుత్వం వెంటనే నీరందించాలని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో ఆల్ టైమ్ అత్యధిక రికార్డ్ స్థాయిలో ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు.పదేండ్లుగా అత్యధిక వర్షపాతం నమోదు అవ్వడం వలన ప్రాజెక్టులు, చెరువులు,కుంటలు, జలకళతో నిండు కుండలా కనిపించాయని, పంటలు సమృద్ధిగా పండాయన్నారు.కానీ ఇప్పుడు దురదృష్టవశాత్తు వర్షాలు లేవన్నారు.తీవ్ర వర్షాభావ పరిస్థితులు వచ్చాయని, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు. శ్రీశైలం,నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో నీరులేకపోవడంతో ఆయకట్టు కింద క్రాఫ్ హాలీడేలు ప్రకటించారని తెలిపారు. ప్రస్తుతానికి అన్నదాతలు బోర్ల కింద,బావుల కింద వ్యవసాయం చేస్తున్నారని భూగర్భజలలు ఎండిపోయాయన్నారు.పొట్టదశలో ఉన్న పంటలు అన్ని ఎండిపోతున్నాయని పేర్కొన్నారు.కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదన్నారు.రాష్ట్రప్రభుత్వం కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే 15 నుండి 20 టీఎంసీల నీటిని తీసుకొచ్చి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరారు.మార్చి నెల తర్వాత తెలంగాణలో మంచి నీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల బాధలను ముందుగానే అర్థం చేసుకోవాలని,ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ అధిష్టానం ఎవరికి పార్టీ టికెట్ ఇచ్చినా సహకరిస్తామని తెలిపారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని,సమన్వయంతో పని చేస్తే ఫలితాలు వస్తాయన్నారు.అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు.నా కుమారుడు నల్లగొండ లేదా భువనగిరి నుండి ఎక్కడ టికెట్ ఇచ్చినా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాడన్నారు.పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటామని తెలిపారు.

ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్థంతి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్థంతివేడుకలను మంగళవారం కనగల్ మండలంలోని బుడమర్లపల్లి పాఠశాలలో జనయే త్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కంబాల శివలీల, సభ్యులు భిక్షాల మహేష్, కృష్ణమాచారి, సమాచారహక్కు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బండమీది అంజయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు నర్సింహ, మంజుల, రేణుక, సంధ్య, స్వాతి పిచ్చమ్మ పాల్గొన్నారు.

నారాయణను పరామర్శించిన రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి నారాయణ చెయ్యి ఫ్రాక్చర్ అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే, దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మెన్ దైద రవీందర్ ఆయన్ను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు యూసుఫ్, పందిరి సతీష్ తదితరులు ఉన్నారు.

ప్రతి వాహనాన్ని మంచి కండీషన్‌లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి

- ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రతి వాహనాన్ని మంచి కండీషన్‌లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలని ఎస్పీ చందనాదీప్తి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ వాహనాలను తనిఖీ చేసి మాట్లాడారు. జిల్లాలో అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నూతన వాహనాలను సమకూర్చడంలో, ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు.వాహనాల నిర్వహణ లోటు పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారికి తెలియజేశారు వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలిపారు.

'పట్టుదలతో చదివి.. ఆదర్శంగా నిలవాలి'



నవతెలంగాణ-పెద్దవూర

పట్టుదల, ఏకాగ్రతతో చదివితే సాధించలేనిదేమీ లేదని, విద్యార్థులు భవిష్యత్తులో అందరికీ ఆదర్శంగా నిలవాలని పెద్దగూడెం జెడ్పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెద్దగూడెం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు మంచి పునాది ఇవ్వడంలో100 శాతం కృషి చేశామని వారు గొప్పఎత్తులకు ఎదిగి తమ పేరుని నిలబెట్టాలని ఆశాభావం వ్యక్తపరిచారు. అనంతరం నృత్యాలతో, గీతాలతో, స్లామ్ పుస్తకాలతో, ఒకరికొకరు ఉండిపోయేలా విద్యార్థులు తమ తమ భావాలను వ్యక్తపరచుకున్నారు. ఈ కార్యక్రమానికి పూర్వపు విద్యార్థులు కూడా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మారం రవీందర్, రేపాల అశోక్,గుంటుక రామాంజి రెడ్డి, ఎండి గౌసోద్దీన్, చింతమల్ల సుదర్శన్, మేదరిదేవేందర్, జంగాల అరుణ, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి క్యారంబోర్డ్, చెస్ పోటీలు



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం నల్గొండ సౌజన్యంతో మంగళవారం డివిజన్ స్థాయిలో క్యారంబోర్డ్, చెస్ పోటీలు నిర్వహించారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షుడు ఎన్విటి, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రవీణ్ సింగ్, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్‌తో కలిసి పోటీలు ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం అధ్యక్షుడు ఎన్విటీ మాట్లాడుతూ నియోజకవర్గానికి అవుట్ డోర్ స్టేడియం అందుబాటులోకి రావాలని, ఇండోర్ స్టేడియం త్వరగా పూర్తి కావాలని ప్రజాప్రతినిధుల, అధికారుల సహాయ సహకారాలు ఉండాలన్నారు. క్రీడాకారులను, కళాకారులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, భాస్కర్ రెడ్డి ,తాళ్ల సురేష్, డైరెక్టర్ వాసు, ఆంజనేయులు ,రాక్ స్టార్ రమేష్ , కొండల్, కరాటే మాస్టర్ శ్రీను, గోపాల్, డాన్స్ మాస్టర్ జగన్, పీఈటీలు మురళి, రజిత, చరణ్, పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-కేతెపల్లి



ప్రస్తుత యాసంగి వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం చెప్పారు. మంగళవారం మండలపరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో ప్రస్తుతం యాసంగి 2023-24లో సాగుచేస్తున్న వరిపొలాలను సందర్శించి ప్రస్తుతం తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ప్రస్తుతం వరిలో కాండంతొలుచు పురుగును గమనించామన్నారు.దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పీ 2 గ్రా. మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు.క్లోరాంత్రినిలిప్రోలు 0.4గ్రా/4కేజి ఒక ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. అలాగే ప్రస్తుత పరిస్థితులలో అగ్గి తెగులు గమనించడం జరుగుతుందన్నారు.తీవ్రతను బట్టి ట్రైసైక్లేజోలు 0.6 గ్రా ు లేదా కాసుగామైసిన్ 2.5ఎం ఎల్ /లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.కొన్ని పొలాల్లో కాండంకుళ్లు ఉధృతిని గమనించామన్నారు.దీని నివారణకు వాలిడామైసిన్ 1.5 ఎం ఎల్/లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామరైతులు సైదులు,సతీష్ పాల్గొన్నారు.

నేడు చండూరు వైస్ఎంపీపీ ఎంపిక

నవతెలంగాణ-చండూరు

కొంతకాలంగా ఖాళీగా ఉన్న నేడు చండూరు వైస్ఎంపీపీ ఎన్నికకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సరోజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో మరో నాలుగైదు నెలల్లో ఎంపీటీసీల పదవికాలం ముగియనుండడంతో ఇప్పుడు ఉపాధ్యక్షుని ఎన్నిక ఉత్కంఠ రేపుతోంది. మండలంలో మొత్తం 11ఎంపీటీసీ స్థానాలకుగాను ప్రస్తుతం కాంగ్రెస్‌కు ముగ్గురు, బీఆర్ఎస్‌కు ఏడుగురు ఎంపీటీసీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.,గతంలో వైస్ఎంపీపీ గా పనిచేసిన పుల్లెంల ఎంపీటీసీ మందడి నర్సింహారెడ్డి మృతి చెందడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.కాగా గతంలో ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు పార్టీలకు అతీతంగా కలిసిపోయిన ఎంపీటీసీలు ఈ ఎన్నికకు కూడా కలిసి పనిచేస్తారా,లేక పార్టీల పరంగా విడిపోయి ఎన్నికల్లో పాల్గొంటారా అనే చర్చ సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఈ ఉపాధ్యక్షుని ఎంపిక కోసం కాంగ్రెస్ నుంచి ఒకరు, బీఆర్ఎస్ నుంచి ఇద్దరు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.

మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-కట్టంగూర్

ఫిబ్రవరి 27 మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ ఆగాఅస్రా అంజుమ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని అంగన్వాడీకేంద్రంలో నిర్వహించిన మహిళా సాధికారత, భేటీ బచావో బేటి పడావోపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళలకు ప్రత్యేకంగా ప్రభుత్వం అందించే పథకాలపై వివరించారు.భ్రూణహత్యలు, లింగవివక్ష, బాల్యవివాహాలపై మహిళలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధిపొందేందుకు సబ్సిడీపై జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో రుణాలను అందజేస్తుందని జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ ఝాన్సీ రాణి తెలిపారు.ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శారద, సాధికారిక కేంద్రం సిబ్బంది సునీత, శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, చంద్రకళ, భిక్షమమ్మ లలిత, పద్మ, ఆయాలు వసంత,హసీనా పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన జీసీడీఓ

నవతెలంగాణ-నాంపల్లి



బాలికల పరిరక్షణ మరియు అభివృద్ధి అధికారి పి.సరిత మంగళవారం కేజీబీవీ నాంపల్లి పాఠశాలను సందర్శించారు. నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినిలు, త్వరలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినిలు పరీక్షల పట్ల భయాందోళనలకు గురికాకుండా మనో ధైర్యాన్ని కలిగి ఉండి, ఎటువంటి ఒత్తిడి లేకుండా మంచి సాధన చేసి పరీక్షలు రాసి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థినిలకు పాఠ్యాంశాలలో ఎటువంటి సందేహాలు లేకుండా బోధన సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సందేహాలను నివృత్తి చేయాలని, పాఠ్యంశాలు రివిజన్ చేయుటలో మెలకువలను బోధన సిబ్బందికి సూచించారు. అలాగే విద్యార్థుల సౌకర్యార్థం అవసరం అయిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. సమయానికి మంచి ఆహారం తీసుకుని, ఆరోగ్యంగా ఉండి, సంవత్సరం అంతా నేర్చుకున్నటువంటి అంశాలను రివిజన్ చేసుకుని ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయవలసిందిగా విద్యార్థినిలకు సూచించడం జరిగింది.సిబ్బంది సమయపాలన పాటిచవలసిందిగా, సిబ్బందికి సూచించిన జాబ్ చార్ట్ కచ్చితంగా పాటించాల్సింది గా ఆదేశించారు. మన వద్ద వున్న ఆడపిల్లల విద్యా, ఆరోగ్యం, రక్షణ మనందరి బాధ్యత అని చెప్పారు. సందర్శన సమయం లో పాఠశాల ప్రత్యేక అధికారిని డి. విజయశ్రీ, బోధన సిబ్బంది మమత, జ్యోతి, శ్రీలత, లలిత వాణి, మంజుల, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది వున్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-నాంపల్లి



నేటి నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని విధాల సర్వం సిద్ధం చేసినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెన్డెంట్ ఈ.రజనీకాంత్, డిపార్టమెంటల్ అధికారి ఈ.సంపత్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరంలో 391 మంది, ద్వితీయ సంవత్సరంలో 397 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. బుధవారం మొదటి సంవత్సరం తెలుగు, ఉర్దూ, అరబిక్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షలలో ఒక నిమిషం నిబంధన ఉన్నందున విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని వారు తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని రకాల వసతులు కల్పించినట్లు వారు తెలిపారు.

హన్యా నాయక్‌కు అంతర్జాతీయ అవార్డు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఫేత్ బంజారా అనాథాశ్రమ నిర్వాహకులు ధీరవత్ హన్యా నాయక్‌కు అంతర్జాతీయ అవార్డు దక్కింది. దుబాయ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో విద్యా వైద్యం సామాజిక సేవలు చేసినందుకు గాను హన్యా నాయక్‌కు అంతర్జాతీయ సేవా అవార్డు అందజేశారు. సినీ నటుడు సుమన్ దుబాయ్ ప్రతినిధుల సమక్షంలో అవార్డుతో పటు ఉత్తమ సర్టిఫికెట్ పొందారు. సేవా కార్యక్రమాల్లో నిస్వార్ధంగా చేయడం వల్ల ఈ అవార్డు దక్కినట్లు హన్యా నాయక్ తెలిపారు. అవార్డు పొందడం పట్ల ఆశ్రమ నిర్వాహకులు రమాబాయి ఇతర ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. దీనికిగాను అధికారులు ఏర్పాటు పూర్తి చేశారు. మిర్యాలగూడ పట్టణంలో ఆరు పరీక్ష కేంద్రాలలో మొదటి రోజు 1823 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష జరగనుంది. ఆయా పరీక్ష కేంద్రాలకు డిపార్మెంట్ ఆఫీసర్, చీఫ్ సూపర్డెంట్ లను నియమించారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష జరగనుంది. పరీక్ష జరిగే సమయంలో పట్టణంలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అధికారులు ఇప్పటికే ఆదేశించారు.

అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం, స్వపరిపాలన

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం, అదేవిధంగా స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు మండల ఎమ్మార్వో, ఎస్సై, అంగన్వాడీ టీచర్లు, ఉపా ధ్యాయులుగా, పలు శాఖల అధికారుల వేషధారణలో పాత్రలను పోషిస్తూ కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిలువేరు విష్ణు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, మరియమ్మ, ఆశా వర్కర్ విజయ, ఆయాలు చిన్నారులు, చిన్నపిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే సబ్బండవర్గాలకు న్యాయం'



నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగి అభివృద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు పులి సత్తెమ్మ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధిపర్చడమే లక్ష్యంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అందరికీ సంక్షేమఫలాలు అందించడమే లక్ష్యంగా గ్రామాలలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించామన్నారు.కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.విద్య, వైద్యం, ఉద్యోగాలతో పాటు నిరుద్యోగుల సమస్యలపైరైతుల కోసం పరితపించే పార్టీ కాంగ్రెస్ అన్నారు.ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి అత్యధిక స్థానాలు గెలిచేందుకు కృషి చేయాలని కోరారు.

హైకోర్టులో ఏజీపీలుగా హుజూర్‌నగర్‌వాసుల నియామకం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన 44 మందిఅసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాదుల జాబితాలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన లచ్చిమల్ల నాగేశ్వరరావు కుమారుడు లచ్చిమల్ల సందీప్‌కుమార్, దార ప్రకాష్ కుమార్తె దార హరితాకిరణ్ నియామక మయ్యారు.ఈ సందర్భంగా సందీప్ కుమార్, దార హరితాకిరణ్ మాట్లా డుతూ తాము ఏజీపీలుగా నియామకం కావడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారికి ప్రత్యేకంగా కృత జ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణం చెందిన స్నేహితులు, కుటుంబసభ్యులు నూతనంగా ఏజపీలు నియామకమైన వీరికి అభినందనలు తెలిపారు.





పీడీఎస్‌యూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని లాల్‌బంగ్లాలో జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ జిల్లా నూతన కమిటీని జిల్లా జనరల్ బాడీ సమావేశంలో మంగళవారం ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ మాజీ కార్యదర్శి ధరావత్ రవి, ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్‌కుమార్ మాట్లాడారు.జార్జిరెడ్డి, జంపాల స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానంకై, సమ సమాజస్థాపన కోసం, అమరుల అందించిన స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ప్రకటించారు.ప్రతినిధులు ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా పుల్లూరు సింహాద్రి, ప్రధాన కార్యదర్శిగా మాలోతు చందర్‌రావు, ఉపాధ్యక్షులుగా భరత్, సహాయకార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా కామల్ల ఉదయ్, సభ్యులుగా రహీం, కిరణ్, గోపి, వేణు, కరణ్, సుమంత్‌లను ఎన్నుకున్నారు.

రేషన్‌కార్డుల మంజూరులో జాప్యం తగదు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు రేషన్ కార్డు ఉంటేనే అర్హులని ఒకపక్క ప్రకటిస్తూ నూతనంగా రేషన్ కార్డు ఇవ్వడంలో జాప్యం చేయడం తగదని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాపోలు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం నేరేడుచర్లలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో కొత్తగా వివాహం చేసుకున్న వారందరికీ రేషన్‌కార్డులు ఇవ్వలేదన్నారు. రేషన్‌కార్డులులేకపోవడంతో ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరుగ్యారంటీపథకాలను పొందలేక పోతున్నా రన్నారు.





నిస్వార్థ రాజకీయం,త్యాగానికి నిజమైన గుర్తింపు

- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌గా తీగల గిరిధర్‌రెడ్డి ఎన్నిక
- ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ-నూతనకల్

నిజాయితీకి మారుపేరుగా, నిస్వార్థ నాయకులుగా నిలువెత్తు నిదర్శనానికి నిజమైన గుర్తింపు లభించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆశీస్సులతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సూచనతో ప్రస్తుత తుంగతుర్తి శాసనసభ సభ్యులు సామేలు గిరిధర్‌రెడ్డి తండ్రి తెలంగాణ ఉద్యమకారుడు, తీగల మల్లారెడ్డితో 22 సంవత్సరాల పోరాట అనుబంధం కలిగిన మండల కేంద్రానికి చెందిన తీగలగిరిధర్‌రెడ్డికి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఇచ్చారు.ఇతను విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి ఉన్నత విద్య ఎంసీఏ అభ్యసించి హైదరాబాదు నగరంలో ఒక వ్యాపారవేత్తగా గుర్తింపు పొందారు.ఆ రంగంలో సంతృప్తిపొందక ప్రజాసేవేలక్ష్యంగా గత సర్పంచ్ ఎన్నికలకు ముందు రాజకీయాల్లో ప్రత్యక్షంగా పాల్గొని హైదరాబాదులో తన వ్యాపారాలను వదిలేసుకున్నారు.స్థానికంగా ఉండి కాంగ్రెస్ తరపున సర్పంచ్, తన సతీమణి తీగల కరుణశ్రీని సుమారు 850 పైగా ఓట్లు మెజార్టీతో అప్పటి అధికార పార్టీ టీఆర్ఎస్ అభ్యర్థిపై విజయం సాధించి ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగారు.పరిపాలన కాలంలో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో గ్రామపంచాయతీలో ప్రతి వీధిలో సీసీరోడ్లు, మురుగుకాలువల నిర్మాణం చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచారు.జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్ అవార్డును సైతం అందుకున్నారు.తన సొంత నిధులతో ముత్యాలమ్మ గుడి నిర్మాణం చేసి ఘనంగా తను చేసి పండుగ నిర్వహించారు. దానితోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు గదుల నిర్మాణం చేపట్టి పాఠశాలలకు సంబంధించిన సరస్వతి విగ్రహాలను సైతం పెట్టించి విద్యార్థి ఉపాధ్యాయుల మన్ననలు పొందారు.





కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి

గిరిధర్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడినప్పటి నుండి ప్రస్తుత శాసనసభ సభ్యులు మందుల సామేలుతో కలిసి అనేక ఉద్యమాలు చేస్తూ మండల పార్టీ అధ్యక్షునిగా దశాబ్దాల కాలం పాటు పనిచేసే పార్టీ కోసం నిరంతరం కృషి చేసినప్పటికీ అందులో గుర్తింపు లలభించక గత సర్పంచ్ ఎన్నికల ముందే కాంగ్రెస్ లో చేరి గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించారు.నాటి నుండి నేటి శాసనసభ ఎన్నికల వరకు ప్రతి ఎన్నికలలో నిరంతరంగా పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేశారు.ఎమ్మెల్యే సామేలు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉంది. పార్టీలో హంగులు, ఆర్భాటాలు లేకుండా జిల్లా కమిటీ, మండల కమిటీ సూచనల మేరకు పార్టీ కోసం పని చేశారు.ఇంతటి రాజకీయ నిస్వార్థాన్ని గుర్తించిన ప్రస్తుత ఎమ్మెల్యే అతని కుమారుడు గిరిధర్‌రెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి దక్కడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన మార్కెట్ కమిటీ చైర్మెన్ గిరిధర్‌రెడ్డికి ఘనసన్మానం

నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నియమితులైన మండల కేంద్రానికి చెందిన తీగల గిరిధర్‌రెడ్డిని మండల పరిధిలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల నాయకులు మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండపల్లి సాగర్, బండపల్లి యాదగిరి, కోటిరెడ్డి, పసుల అశోక్ యాదవ్, ముప్పాని వెంకటనర్సింహారెడ్డి, బత్తుల నాగమల్లు, బిక్కి శ్రీనాథ్, కూసు వెంకన్న ,చిర్ర శ్రీనాథ్, లింగాల రాజు,మహేష్,కిరణ్‌కుమార్, సంపత్,వాసు, మల్లేష్, యాదగిరి,లింగయ్య,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడాపోటీల్లో రాణించి మంచిపేరు తేవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

క్రీడాకారులు క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకొని పుట్టిన ఊరుకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సొసైటీ అధ్యక్షులు రుద్రాక్షి నరసింహ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మలు అన్నారు. ట్రైబల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ నల్లగొండ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం సహకారంతో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి ఎంతో ఉపకరిస్తాయన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి నుంచి స్ఫూర్తి పొంది ముందుకు సాగాలన్నారు. అనంతరం నిర్వహించిన కబడ్డీ, రన్నింగ్ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కబడ్డీ బాలుర విభాగంలో ప్రథమ బహుమతి సూర్యాపేట జిల్లా పరిషత్ పాఠశాల, ద్వితీయ బహుమతి ఫ్రెండ్స్ యూత్ క్లబ్ (సూర్యాపేట), బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రన్నింగ్ లో బాలుర విభాగంలో ప్రథమ బహుమతి సాయి రాకేష్‌కు, ద్వితీయ దుర్గాప్రసాద్, బాలికల విభాగంలో ప్రథమ సాయి ప్రియ, ద్వితీయ బహుమతిని గాయత్రి గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ స్పోర్ట్స్అండ్ గేమ్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిరాం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సునీత, మంజుల, అరుణ భారతి, ఉపేందర్, కాలరాం, పీడీ విశ్వజ్ఞచారిలతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.



మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు తప్పవు

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

మహిళలపై లైంగికవేధింపులకు పాల్పడితే సహించేది లేదని చట్టం పరంగా కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పని ప్రదేశంలో లైంగికవేధింపుల చట్టంపై మెప్మాఆర్పీలకు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు.పనిప్రదేశాల్లో లైంగిక వేధింపులచట్టంపై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.తాము పనిచేస్తున్న చోట ఎవరైనా లైంగికవేధింపులకు గురిచేస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు.ఐసీ,ఎంసీ కమిటీలను పూర్తి చేయాలన్నారు.మహిళలు ఆర్థిక అక్షరాస్యతను అలవర్చుకోవాలన్నారు. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా జీవితంలో తమ కాళ్ళపై తమ నిలబడేలా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య,టీఎంసీ శ్వేత, జనరల్ స్పెషలిస్టులు రేవతి, వినోద్, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



'సాగర్ ఎడమకాలువకు సాగు,తాగునీటిని విడుదల చేయాలి'

నవతెలంగాణ-నేరేడుచర్ల

సాగర్ ఎడమ కాలువకు సాగు, తాగు నీటిని వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు కోరారు. నేరేడుచర్లలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో సుమారు 1,50,000 ఎకరాల భూమి వరి నాట్లు వేశారన్నారు. అవి బోర్లు, బావుల ద్వారా రైతులు నాటేశారన్నారు.ప్రస్తుత తరుణంలో భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లు, బావులు ఎండిపోయాయన్నారు.తీరా పంటచేతికి వచ్చే దశలో పొలాలు ఎండిపోతున్నాయని ప్రభుత్వం రైతన్నల మీద కనికరం చూపి వెంటనే సాగర్ ఎడమకాలువకు 15 రోజులపాటు నీరు వదిలి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడి రైతులను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంతప్రకాష్, ఎడ్ల సైదులు, కుంకు తిరుపతయ్య, మొగిలిచర్ల రుద్రమ్మ నీలారామ్మూర్తి, శ్రీను పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌ఆజాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వెన్నులో వణుకుపుట్టించి, దేశ ప్రజా విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన విప్లవ వీర కిశోరం చంద్రశేఖర్ ఆజాద్ పోరాట వారసత్వం పుణికిపుచ్చుకోవాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య యువతకు పిలుపునిచ్చారు.మండలపరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో మంగళవారం చంద్రశేఖర్‌ఆజాద్ 93వ వర్థంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శిరీష, సంధ్య, లిఖిత్, మానశ్రీ, మధు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

సాగర్ ఎడమకాలువకు నీరు విడుదలచేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి కోరారు.మంగళవారం స్థానికంగా నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గ పరిధిలో సుమారు 80 వేల ఎకరాలకు పైగా వరిపంటలు వేశారన్నారు.పంటలన్నీ పొట్టదశకు చేరుకున్నాయని తెలిపారు.బోర్లు, బావుల ఆధారంగా సాగుచేసిన వరి పంట ఎండలతీవ్రతతో ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రోజురోజుకు భూగర్భజలాలు అడుగంటి పోతున్నందున రైతులు మనోవేదనతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నందున వెంటనే రైతాంగ బాధలను దృష్టిలో ఉంచుకొని సాగర్ ఎడమ కాల్వకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సంఘం పట్టణ అధ్యక్షుడు రేపాకుల మురళి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, జిల్లా కమిటీ సభ్యుడు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,కార్మిక,కర్షక సంఘాల నాయకులు శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్, తుమ్మకొమ్మ యోనా,రేపాకుల వీరస్వామి, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, చిన్నం వీరమల్లు, సింగిల్ విండో డైరెక్టర్ ఇందిరాల లక్ష్మీ, పాశం వెంకటనారాయణ, రేపాకుల వెంకన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

- ఎన్నారై ఎలమంచిలి శ్రీనివాస్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండల పరిధిలోని ఎన్నారై ఎలమంచిలి శ్రీనివాస్ చౌదరి సహాయంతో గ్రామ ప్రజలు ఆరోగ్య దృష్ట్యా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని తన స్వంత ఖర్చులతో రూ.15వేల సహాయంతో బ్లీచింగ్‌ఫౌడర్‌తో మంగళవారం గ్రామం లోని మురుగుకాలువలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా ఎలమంచిలి శ్రీనివాస్‌చౌదరి గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులకు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపరాజు, కట్టాసతీష్, జింకల వీరాంజనేయులు,పొట్టబత్తినప్రసాద్, ఎం.నర్సింహాచారి, కట్టాశ్రీనివాస్, శాఖమూరి పాపారావు, వై.నారాయణరెడ్డి, కుక్కుటకు శ్రీనివాస్, పారుపల్లి శ్రీనివాస్, కట్టా గోపి తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-తిరుమలగిరి

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.ఈ మేరకు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ మోడల్ కాలేజ్, తిరుమల సహకార జూనియర్ కాలేజ్ లను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. తెలంగాణ మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 256 మంది , ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 248 మంది కాగా తిరుమల సహకార జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 194 మంది, ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 192 మంది హాజరుకానున్నారని చీఫ్ సూపరిండెంట్ వేముల బాలరాజు తెలిపారు

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని వనిపాకల, చిట్యాల, ఊరుమడ్ల, నేరడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ పీఆర్టీయూ సభ్యత్వ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడిదల శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో సీపీఎస్ రద్దు, డీఏ బకాయిల విడుదల,మల్టీజోన్ 2 ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ ప్రారంభం, ఐఈఆర్పీ ప్రత్యేక ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మండల అధ్యక్షులు రాపోలు శ్రీనివాసులు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఇమామ్‌కరీం, మణిరాజు, కలింగరాజు, ఎస్‌కె లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల కష్టాలు తెలిసిన వ్యక్తి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

జర్నలిస్టుల కష్టాలు తెలిసిన వ్యక్తి శ్రీనివాసరెడ్డి అని జిల్లా ఐజేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో తెలంగాణ మీడియా అకాడమీ నూతన చైర్మెన్‌గా ఉమ్మడినల్లగొండకు చెందిన కె శ్రీనివాస్‌రెడ్డి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ ఐజేయూ యూనియన్ సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా దాడుల కమిటీ చైర్మెన్ బాదే రాము, జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యదర్శి హరనాథ్, దశరథరెడ్డిలంకెల, సలిగంటి మురళి, మల్లికార్జున్, పల్లపు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, దాము,వాసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కోడి శ్రీరాములు ఆశయాలు సాధించాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

కోడి శ్రీరాములు ఆశయాలు సాధించాలని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు.మంగళవారం పట్టణంలోని లాల్‌బంగ్లాలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోడి శ్రీరాములు మృతికి నివాళిగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహ రావు, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి డి రవి, కామల్ల శ్రీను, నాగయ్య, కిరణ్, చంద్రరావు, సింహాద్రి, , వేణు,నాగరాజు, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ పాలన సాగిస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను విమర్శించారు.మంగళవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను 4 లేబర్ కోడ్‌లను తెరపైకి తెచ్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె.యాకుబ్, వట్టెపు సైదులు, అనంతప్రకాష్ రామ్మూర్తి, రన్‌మియా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన పొనుగోటి రంగమ్మ ఇటీవల మృతి చెందింది.మంగళవారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి క్వింటాబియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, మాజీ రైతు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, మాజీ వార్డుసభ్యులు గాజుల ఉపేందర్,నాయకులు బొడ్డు సూరయ్య,లక్ష్మయ్య,నెల్లుట్లమల్లయ్య,సోమయ్య, నరసయ్య,జానయ్య,వెంకన్న, శ్రీనివాస్, ఆంధ్రయ్య వెంకటేశ్వర్లు,అమృతయ్య, సుందరయ్యమధు,ప్రవీణ్, లింగయ్య,వెంకన్న,సంకిపాంచి పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ పెంచాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లోనూ పంచాయితీరాజ్ ఎన్నికల్లోను అన్ని ఎన్నికలలో కూడా బీసీలకు ప్రస్తుతం ఉన్న 29 శాతం నుండి రిజర్వేషన్ను 50 శాతం పెంచారని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 6 నుండి 10 శాతం రిజర్వేషన్ పెంచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ప్రస్తుతం చట్టసభల్లో ఉన్నవారు , వెలుపల ఉన్న వారంతా కలిసి బీసీల రిజర్వేషన్ పెంపునకు మరింత పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అప్పుడే జనాభా ప్రాతిపదికను న్యాయం జరుగుతుందన్నారు.ప్రభుత్వం అందించే వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలు ఫలితాలు అందుతాయని తెలిపారు.రిజర్వేషన్ల సాధన కోసం తన వంతు పోరాటం చేస్తానన్నారు.

తెలంగాణ జీపీగా మురళీధర్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణలో నూతన ప్రభుత్వం ఎన్నికైన తర్వాత మంగళవారం 11 మంది నూతన జీపీ (గవర్నమెంట్ ప్లీడర్) లను ఎంపిక చేసింది. ఇందులో అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన కత్రం మురళీధర్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జీపీగా తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు . ప్రభుత్వం తనపై పెట్టిన బాధ్యతలను సమర్థవంతంగా అమలు చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు . తన ఎన్నికకు సహ కరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



మొదటి జీతంతో విద్యార్థులకు పరీక్షాప్యాడ్లు

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మర్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మొదటి జీతంతో స్కూల్ పిల్లలకు ప్యాడ్లు అందజేశారని, మాట తప్పకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ ఈదులకంటి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ మెకు మధుసూదన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్, నాయకులు నారాయణరెడ్డి, బాల్ రెడ్డి,దయాకర్ రెడ్డి, సంజీవరెడ్డి, తోట వెంకటేష్, కరుణాకర్ రెడ్డి, చక్రి, ఉపేందర్, గోపికృష్ణ, హలీమ్ ,జమిల్, ఐలేష్, పోచయ్య, ఉపాధ్యాయులు నిర్మల జ్యోతి, శ్రీనివాస్ చార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-భువనగిరి



ఫైనాన్షియల్ లిటరసీ వీక్ 2024లో భాగంగా ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం లీడ్ బ్యాంక్ మంగళవారం ఉదయం 7గంటలకు జిల్లాకేంద్రంలో బ్యాంకర్లతో 2కే వాకథాన్ నిర్వహించారు. భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ప్రారంభమై తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ఎల్‌డిఎం శ్రీరామకృష్ణ, ఇతర బ్యాంకు సిబ్బంది జెండా ఊపి ప్రారంభించారు. ఫిబ్రవరి 26 నుండి మార్చ్ 1 వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని ఆర్‌బిఐ నిర్వహిస్తున్నారని తెలిపారు.

నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-వలిగొండ



భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో మద్దెల రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో జహంగీర్ పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాలంలో బునాది గాని కాలవలో నీరు లేకపోవడం వల్ల దానిపై ఆధారపడ్డ సుమారు 10 గ్రామాల్లో వరి పంటను సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారిని ఆదుకోవాలన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. బీబీనగర్ మక్తఅనంతారం గ్రామం వద్ద మూసి నీటిని బునాది గాని కాలువలోకి మళ్లించి పొట్ట దశలో ఉన్న పంటలను కాపాడాలని, కరెంటు కోతలు లేకుండా 9 గంటల కరెంటును ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరిలోనే నీటి ఎద్దడి ఈరకంగా ఉందిని మార్చి ఏప్రిల్ లో మరింత ఎక్కువవుతుందని ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని రైతాంగానికి సాగునీటితో పాటు ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశాన్ని దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి పెడుతున్న మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, తుర్కపల్లి సురేందర్, కల్కూరి రామచంద్రర్, గణపతి రెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, మొగిలిపాక గోపాల్, గాజుల ఆంజనేయులు,వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి ఏలే కృష్ణ, కల్కూరి ముత్యాలు, కర్ణకంటి యాదయ్య, బుగ్గ చంద్రమౌళి,దుబ్బ లింగం, కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య పాల్గొన్నారు.

వక్ఫ్‌భూముల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్‌డి.జహంగీర్



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ ప్రాంతంలోని సర్వేనెంబర్ 356లోని వక్ఫ్ భూములను సర్వేచేసి అట్టి భూములను కబ్జాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్‌డి.జహంగీర్ డిమాండ్ చేశారు. వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జహంగీర్ పాల్గొని మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో వందలాది ఎకరాల వక్ఫ్ భూములు కబ్జాలకు గురవుతుందన్నారు. ఇట్టి భూములను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు కబ్జాదారులకు వంత పాడుతున్నారని తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని 356 సర్వేనెంబర్‌లో గల ఖబ్రస్థాన్ భూమిని కొంతమంది ప్రయివేట్ వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. రెండు నెలలుగా ఆర్డీఓ, అధికారులకు విన్నవించినప్పటికీ అధికారులు ఇప్పటి వరకు స్పందించడం లేదన్నారు. లక్కారంలోని 114 సర్వేనెంబర్‌లో శాశ్వత నిర్మాణం కోసం అధికారులు అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం భూముల సర్వేచేసి కాపాడాలన్నారు. లేనిచో జిల్లాలోని అన్ని భూ సమస్యలు తీసుకొని కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. మైనార్టీ, దళిత, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎమ్‌ఎ.ఇక్బాల్, నాయకులు ఎస్‌కె.లతీఫ్, ఎమ్‌డి.పాషా, ఎమ్‌డి.గౌస్, బండారు నర్సింహా, ఎమ్‌డి.ఘోరేమియా, ఎమ్‌డి.రహీమ్, ఎమ్‌డి.రఫీ, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఎమ్‌డి.ఖయ్యుమ్, ఖాసీమ్, వాజిద్‌ఖాన్, మున్న, ఇబ్రహీమ్, యూసుఫ్, యూనిస్, అసద్ పాల్గొన్నారు.

మార్చ్ 5న జెడ్పీ సర్వసభ్య సమావేశం

- జెడ్పీ సీఈఓ శోభారాణి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా ప్రజాపరిషత్తు సర్వసభ్య సమావేశం మార్చి 5వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్ శోభారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావలసిందిగా కోరారు.

రావి నారాయణరెడ్డిని పార్లమెంట్ వెబ్‌సైట్‌లో చేర్చాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్


Details for registration number : MINHA/E/2024/0

పార్లమెంటుని ప్రారంభించి, మొట్ట మొదటగా పార్లమెంటులో అడుగు పెట్టిన వ్యక్తిగా రావి నారాయణరెడ్డి పేరుని పార్లమెంటు వెబ్ సైట్‌లో చేర్చాలంటూ.. భారత ప్రభుత్వ హోంశాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖకు మంగళవారం ఆన్లైన్‌లో వినతి అందజేసినట్లు ట్రస్టు నిర్వాహకులు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సంబంధిత పత్రాన్ని విలేకరులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 27న పార్లమెంటు వెబ్ సైట్లో, పునాది, నిర్మాణ, బ్రిటీషు పార్లమెంటు విషయాలతో పాటు, స్వతంత్ర్య భారత దేశంలో పార్లమెంటు ఉనికి తేది. 17-04-1952గా, మొట్ట మొదటి లోక్ సభ సమావేశ జరిగిన తేది. 13-05-1952 గా, మొట్ట మొదటి లోక్ సభ స్పీకర్ జి వి మావలాంకర్ లాంటి విషయాలు పేర్కొన్నప్పటికీ, మొట్ట మొదట ప్రారంభించి, మొదటగా అడుగు పెట్టిన వ్యక్తి రావి నారాయణ రెడ్డి వివరాలు పొందు పరచలేదనీ, రానారె సేవా సంస్థ వినతి మొదట, హోం శాఖ కోర్డినేషన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్-2, ఎస్‌ఎంఐ తన్వీర్ కి చేరిందనీ, వెంటనే అక్కడి నుండి అశోక్ బిహారి ఆచార్య, డిప్యూటీ సెక్రటరికి తదుపరి చర్య కోసం పంపించారనీ, గతంలోనే ఈ విషయం పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పోస్టులో పంపించినట్లు తెలిపారు. ఇప్పుడు ఆన్లైన్ లో పంపడం, నమోదై, నమోదు సంఖ్య రావడం, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ స్పందిస్తూ వెనువెంటనే సంబంధించిన అధికారులకు వినతి చేరడం శుభ సూచకంగా భావిస్తున్నాన్నట్లు తెలిపారు.

చంద్రశేఖర్ ఆజాద్ మార్గమే ఆదర్శం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతి రేకంగా, దేశ ప్రజల బానిస సంకెళ్ల విముక్తి కోసం, వీరోచితంగా పోరాడి ఉరికంభం ఎక్కిన చంద్రశేఖర్‌ఆజాద్ పోరాట వారసత్వం, ఆయన నడిచినమార్గమే నేటి యువతకు, దేశ ప్రజలకు ఆదర్శమని పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బెజాడి కుమార్ అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ కలిసి చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతిని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో కుమార్, శ్రీకాంత్‌లు మాట్లాడారు. కేంద్రంలో ప్రజా, రైతు, కార్మిక, యువత వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చకిలం వెంకటేష్, కొమ్ము శ్రీకాంత్ రెడ్డి,కుండె బీరయ్య, గ్యార స్వామి, బుడిగే భాను, కమటం శ్రీహరి ఆర్ ఉదయ్, కె గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని కక్కిరేణి గ్రామంలోని ఎర్రగడ్డ సెంటర్‌లో మంగళవారం చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సామాజిక కార్యకర్త వేముల సైదులు మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్‌కి లొంగని స్వాతంత్ర్య సమర యోధుడు చంద్రశేఖర్ అజాద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్, గణేష్, చిల్ల యాదగిరి, కన్నెబోయిన నవీన్, నడిగోటి కమలాకర్, మరయ్య, ఆరూరి దామోదర్, జయసుధ, యాదమ్మ, భార్గవి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



చేనేతల పథకాలు యథావిధిగా కొనసాగించాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



నవతెలంగాణ-గుండాల

గత ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన చేనేత మిత్ర, చేనేతకు చేయూత, బీమా లాంటి పథకాలను ప్రభుత్వం యథావిధిగా కొనసాగించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్ అన్నారు. సోమవారం ఆయన మోత్కూరు పద్మశాలి కాలనీలో ఆయన మాట్లాడుతూ చేనేతల సంక్షేమ పథకాలు అమలులో ప్రస్తుత ప్రభుత్వం తాత్సారం చేయడంతో పెరిగిన నూలు, రంగుల ధరలతో చేనేత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూలు కొనుగోలు పై 40 శాతం సబ్సిడీ ప్రారంభించి 2023 ఆగస్ట్ వరకు అమలు చేసిందని దానిలో కొన్ని మార్పులు చేసి రెండు నెలలు నేరుగా కార్మికుల ఖాతాల్లో 2 వేల రూపాయలు, అనుబంధ కార్మికులకు అయిదు వందల రూపాయల చొప్పున సబ్సిడీ డబ్బులు జమ చేసిన ప్రభుత్వం ఎన్నికల కోడ్ పేరుతో నిలిపి వేసిందని తెలిపారు. ఆ పథకాలను యదావిధిగా కొనసాగిస్తూ,సంఘాలలో ఉన్న బట్టలను ప్రభుత్వం కొనుగోలు చేసి,కార్మికులకు పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు,చేనేత నాయకులు కొక్కుల సత్యనారాయణ,పెండెం రాజారాం,పసునూరి నారాయణ,జిల్లా సత్తయ్య,రెగోటి పరుషరాములు, పోచం శ్రీనివాస్, కస్తూరి సంజీవ, కర్నాటి శ్రీరంగం, పసునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ పోటీ చేస్తే శివసేన మద్దతు

- శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్

నవతెలంగాణ-భువనగిరి



కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తే శివసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక బీజేఆర్ చౌరస్తాలో యువజన శివసేన ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు న్యాయ యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ భువనగిరి నుంచి పోటీ చేస్తే సబ్బండ వర్గాల మద్దతుతో పార్లమెంటుకు సునాయసంగా గెలిపించి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, మురళి, నర్సింగ్, బండారు సుమన్ పాల్గొన్నారు.

వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

నవతెలంగాణ-వలిగొండ/ వలిగొండరూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన రూ.6,000 పెన్షన్ హామీని వెంటనే నెరవేర్చాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వాళ్ళ ఉపేందర్ కోరారు. మంగళవారం ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మార్కెట్ బుడిజంగాల కాలనీ నేమిలే కాలువ గ్రామాలలో జెండా ఎగురవేసి మాట్లాడారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో వికలాంగులకు రూపాయలు ఆరు వేలు పెన్షన్, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత ఆరోగ్య భద్రత, 2016 ఆర్ పి డి చట్టం ప్రకారం తీవ్ర వైకల్యంతో బాధపడుతున్న వారికి 20 వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో వలిగొండ మండల అధ్యక్షులు ఎర్ర బజార్, జిల్లా నాయకురాలు బర్ల పార్వతి, జిల్లా నాయకులు బలుగూరి అంజయ్య, మార్కెట్ చర్చి కాలనీ అధ్యక్షురాలు ఎదురుగట్ల కొమరమ్మ, కార్యదర్శి ఎదురుగట్ల రవి, అంజమ్మ, ఈశ్వరమ్మ, అంజయ్య ఎదురుగట్ల శ్రావణి, నెమలి కాల్వ గ్రామ అధ్యక్షులు నిలిగొండ శివ, గ్రామ కార్యదర్శి పిట్టల మహేందర్, సమ్మయ్య కుమార్, అంజయ్య, సత్తయ్య, రఘు, సాయమ్మ, బుచ్చమ్మ, ఎల్లమ్మ, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లిములకు రంజాన్ సరుకులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

అల్ ఇమాం విద్యా సంస్థ (అల్‌ఇమాం ఎడ్యుకేషన్ సొసైటీ) వితంతువుల సంరక్షణ సంఘం అధ్యక్షుడు షహీద్ ఫహీం హైదరాబాద్ సౌజన్యంతో పేద ముస్లిం మైనార్టీలకు రంజాన్ సరుకులు (గిఫ్ట్ ప్యాకేజ్) లు పంపిణీ చేశారు. మంగళవారం భువనగిరిలోని పారిశ్రామికవాడలో ఆ సంస్థ ఉపాధ్యక్షుడు, భువనగిరి ప్రాజెక్టు ఇంచార్జి సయ్యద్ రజా హుస్సేన్ ఆధ్వర్యంలో సుమారు 200మంది పేదలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకేజ్‌లు అందజేశారు. 5కిలోల బియ్యం, 5కిలోల గోధుమపిండి, 1కిలో మంచి నూనె, పప్పు, చెక్కెర, ఉప్పు, కారం తదితర సరుకులు సుమారు ఒక్కో కుటుంబానికి రూ. 2వేలు విలువ చేసే గిఫ్ట్ ప్యాకేజ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యుడు సయ్యద్ అద్నాన్ రజా, షియా ముస్లిం సంఘం బోధకులు షమ్స్ అబ్బాస్ నఖ్వీ పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-రాజపేట

మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, దళిత నాయకులు ఇంజ నరేష్ పై దాడి చేసిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మంద శంకరులు మంగళవారం డిమాండ్ చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు రాజకీయంగా ఎదుగుతున్న అంశంపై ఓర్వలేక అక్కసుతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడికి గురైన ఇంజనరేష్ ఇంటివద్ద దండోరా బృందం పరామర్శించి మాట్లాడారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల చంద్రస్వామి మాదిగ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, దండోరా మండల ఇంచార్జీ ఎర్రగుంట ప్రభాకర్, జానీ, బాలరాజు, రాజాపేట మండల కన్వీనర్, ఇంజా మహేష్, రామగళ్ల శ్రీనివాస్, పెద్దోళ్ల ప్రభాకర్ కోయ బాలరాజు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సబ్ సెంటర్లను పరిశీలించిన ఎంపీపీ



నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని వడపర్తి, హనుమాపురం, అనంతారం గ్రామాలలో పీహెచ్సీ సబ్ సెంటర్‌లను భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలలో నిల్వఉన్న చెత్త చెదారం వలన మురికినీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాపించి ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ వేయాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు పిహెచ్సి సబ్ సెంటర్లలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు గ్రామస్తులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రైమరీ, హై స్కూల్ అల ఉత్తీర్ణత పెంచుకోవడానికి విద్యార్థులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఉపాధ్యాయులు చెప్పిన విధంగా పరీక్షలకు ప్రిపేర్ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల స్పెషలాఫీసర్లు, పంచాయతీ సెక్రెటరీలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది చేతల ప్రభుత్వం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరు



కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 హామీల్లో భాగంగా రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి మరియు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిలతో కలిసి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని ఎన్నికలకు ముందు వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలుకు కట్టుబడి ఉందన్నారు. మరో రెండు గ్యారెంటీలు అమలుకు సీఎం జీవో జారీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆలేరు నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 31 నాటికి రైతుబంధు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. గత పాలకులు 5 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసి ఇస్తే అప్పుల పాలు చేసి కల్వకుంట్ల కుటుంబం కాళేశ్వరం మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లాంటి పథకాలు తెచ్చి కమిషన్ల పేరుతో దోచుకున్నారని ఆరోపించారు తెలంగాణ రాష్ట్ర ప్రజలను గందరగోల పరిచి ఓట్లు దండుకోవాలని చూస్తున్న బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు.

పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక గ్రామంలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ మరణించగా.. తెలుగు పండిట్ ఉప్పలయ్య (కొలనుపాక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల) మృతుడి భార్య యాదలక్ష్మికి పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌కి సంబంధించిన క్లైమ్ 1865702ను ఆలేరు పోస్టల్ కార్యాలయంలో మంగళవారం పోస్టుమాస్టర్ ఎం భూపాల్ రెడ్డి చెక్కు అందజేశారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా, డిగ్రీ మరియు డిప్లమా పూర్తి చేసిన వారందరూ, పథకంలో చేరడానికి అర్హులేనని తెలియజేశారు. గ్రామలలో నివసించే వారికి రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అనేది అందుబాటులో ఉందని, ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని పేర్కొన్నారు. అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎస్ఎస్‌టి ఎన్జీవో ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కెనరాలీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీరామకృష్ణ మాట్లాడుతూ.. ఆర్థిక వ్యవహారాలు రిజర్వ్ బ్యాంకు గుర్తించిన సంస్థల ద్వారా చేయాలని ఫిక్స్ డిపాజిట్లు పొదుపులు చేయాలని అధిక వడ్డీలకు ఆశపడి అపరిచిత వ్యక్తులు పంపిన ఆన్లైన్ లింకులపై క్లిక్ చేయకూడదని సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ప్రీతి,ఎస్.ఎస్.టి ఏరియా కోఆర్డినేటర్ కె.నాగరాజు, కౌన్సిలర్లు యుగంధర్, మహేష్, కరుణాకర్, శ్రీనివాస్, మాధవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. చీకటిమామిడి నుండి వడపర్తి వరకు రూ.18 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ సింగిల్ విండో చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. రోడ్డు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యక్షమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ చీరసత్యనారాయణ,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్ర శేకర్,సీనియర్ నాయకులు ఈదులకంటి దయాకర్ రెడ్డి, నాగిరెడ్డి బాల్ రెడ్డి, తోట వెంకటేశం,గ్రామ శాఖ ఉప అధ్యక్షులు నాగిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చీర శ్రీశైలం, చీర శ్రీనివాస్, షేక్ పాష, సంగి చక్రీ, చందు యాదవ్,గోపీ కృష్ణ, అలిమ్,ఉపేందర్,శ్రవణ్, పోచయ్య ,జామీల్, ఐలేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం చౌటుప్పల్ మండల సీపీఐ కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైద్రాబాద్‌లోని ప్రజాపక్షం కార్యాలయంలో కలిసి శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం సజీవంగా ఉండాలంటే పత్రిక రంగం, మీడియా సజీవంగా ఉండాలని తెలిపారు. పత్రిక రంగం కొనసాగాలంటే దేశంలో ప్రజలకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పొట్ట సత్యం, శేఖర్ పాల్గొన్నారు.

కొలనుపాక విద్యార్థులకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్రస్థాయి స్పెల్, విజల్ట్ డ్రామా పోటీల్లో రాష్ట్రస్థాయిలో మండలంలోని కోలనుపాక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ జీడిమెట్లలో అనురాగ్ యూనివర్సిటీలో జరిగిన పోటీలలో ప్రథమ బహుమతి గెలుపొందారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులు రక్షిత, దీపిక, రుచిత, సాహితి, శ్రావణిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రామచంద్రయ్య, ఉపాధ్యాయులు హసీనా బేగం, స్వరూపారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

యాన్యువల్‌డే పేరుతో దోపిడీ

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పాఠశాలలో యాన్యువల్‌డే పేరుతో రూ.1200 రూపాయలు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు మంగళవారం మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వసూళ్లపై పాఠశాల యజమాన్యాన్ని తల్లిదండ్రు ప్రశ్నించగా మార్చి 16న అన్యువల్ డే నిర్వహిస్తున్నామని దానికి సంబంధించి కాస్మోటిక్స్, డాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడానికి వసూలు చేస్తున్నామని పొంతన లేని సమాధానం చెబుతున్నారని తెలిపారు. మొన్నటికి మొన్న స్పోర్ట్స్ డ్రెస్ పేరుతో 1200 రూపాయలు వసూలు చేశారని వాపోయారు. గత రెండు సంవత్సరాల నుండి పాఠశాలలో జరుగుతున్న తీరును గురించి ఎంఈఓ డిఈఓ లకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఆ డబ్బును ఎవరూ చెల్లించవద్దని తల్లిదండ్రులను కోరారు. యజమాన్యంపై చర్యలు తీసుకోనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అసోసియేషన్ డిమాండ్ చేసింది.

కమిటీలతో సంబంధం లేకుండా నిధుల పంపకాలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల కమిటీలకు సంబంధం లేకుండానే ఎన్ఆర్ఈజీఎస్ నిధులను తన అనుచర వర్గానికి కట్టబెడుతున్నారని ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కరెంటు ప్రజ్ఞ నాయక్ ఆరోపించారు. ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడునిగా చలామణి అవుతున్న మండలంలోని జనగాం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి(ఉపాధ్యాయులు)భద్రగోని నరసింహ ద్వారానే నిధులు పంపకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను పట్టించుకోకుండా బద్రబోని నర్సింహా సూచించిన వారికి నిధులు కేటాయిస్తున్నారని కార్యకర్తలు వాపోతున్నారు. భద్రగోని నరసింహ మండలానికి తనే ఎమ్మెల్యే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. మండలంలోని కంకణాలగూడెంలో సిసి రోడ్డు నిర్మాణ నిధులు ఆ గ్రామ శాఖ నాయకులకు తెలవకుండానే నర్సింహా తన అనుచర గణానికి ఇప్పిస్తున్నారని ఆరోపించారు. అవసరమైతే ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ గాంధీ భవన్ వరకు వెళ్లి ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఫిబ్రవరి 28. 2024 | www.navatelangana.com

మున్సిపల్ యాప్‌పై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి

అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా మరియు జిఐ జెడ్ సంస్థ సౌజన్యంతో 'భువనగిరి మున్సిపాలిటీ ఆప్' పైన ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు మరియు పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ యాప్‌లో ముఖ్యంగా పౌర సేవలతో పాటుగా సెప్టిక్ ట్యాంక్లను ఖాళీ చేయించడానికి ప్రత్యేకమైన లింకును అందుబాటులోకి తెచ్చారు. సిబ్బందికి తెలియజేసి ప్రజలందరూ కూడా ఇట్టి యాప్‌ను డౌన్లోడ్ చేసుకునే విధంగా తద్వారా ప్రజలకు ఏదైనా అవసరం ఏర్పడినప్పుడు అట్టి యాప్ ద్వారా ఫిర్యాదును నమోదు చేసుకోవడం సత్వరమైన సేవలు పొందటానికి వీలు కలుగుతుందన్నారు. మునిసిపాలిటీ సేవలను పొందగలరని తెలియజేశారు. ఈ సమావేశ అనంతరం అందరు మల్ శుద్ధికరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం లోప్రతినిధులు శ్రీ ఓం ప్రకాష్ శ్రీ అవినాష్ ఎస్సై ప్రసాద్ దోసపాటి శ్రీనివాస్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చదువుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థులు బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల చైర్మెన్ బండారు మయూర్‌రెడ్డి, విద్యాసంస్థల కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణకేంద్రంలో శ్రీ గాయత్రి విద్యాసంస్థల్లో భాగంగా గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని భీమిడి సుభాశ్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెన్నగాని అంజనేయులు, ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సెస్సీ విద్యార్థులపై 'ప్రత్యేక' పట్టింపేది!

- పూర్తిస్థాయిలో విద్యార్థుల్లేకుండానే మోటివేషన్ క్లాసులా
- రెండు గంటల్లోపే ముగింపు ఏంటి?
- విస్మయానికి గురైన వార్డెన్లు, విద్యార్థులు
- మండిపడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

బోర్డ్ ఎగ్జామ్స్ అంటే నడక కాదు. సమయానికి ముందే బహుళ సబ్జెక్టుల మొత్తం సిలబస్ కవర్ చేయడానికి శ్రద్ధ, అంకితభావం అవసరం. విద్యార్థులు ఈ భారీ పనికి తమను తాము సర్దుబాటు చేసుకోవడం, వారి లక్ష్యాలను చేరుకోవడంలో ఒత్తిడిని అనుభవిస్తారు.10వ తరగతి విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, తోటివారి నుండి ఆదర్శప్రాయమైన మద్దతు అవసరమయ్యే సమయం ఇది. అన్ని సబ్జెక్టులను అధ్యయనం చేయడానికి వారి పరిమిత సమయాన్ని ఉపయోగించడంలో వారు చాలా కాలిక్యులేటివ్‌గా ఉండాలి. 10 వ తరగతి విద్యార్థులు అనుసరించడానికి, విజయం సాధించడానికి ప్రేరణ ఎంతో అవసరం.విద్యార్థులకు ప్రేరణ ఉన్నప్పుడే సరైన వ్యూహం, అనుగుణ్యత వారిని తరగతి బోర్డు పరీక్షల సవాళ్లను సమర్థవంతంగా అధిగమించేలా చేస్తుంది. అయితే జిల్లాలోని సాంఘిక సంక్షేమశాఖ అధికారుల తీరు మాత్రం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది.మరి కొద్ది రోజుల్లోనే పదో తరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయి. రెండు, మూడు నెలల ముందుగానే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని చదివిస్తూ ఉండాలి. పరీక్షల్లో అనుసరించాల్సిన మెలకువలను చెప్పాలి. పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థులు భయభ్రాంతులకు గురి కాకుండా ప్రేరణ తరగతులను నిర్వహించాలి. అయితే మంగళవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ ఆఫీస్ ప్రాంతంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల ఏ,బీ,సీ,డీ వసతిగృహ కాంప్లెక్స్‌లోని నల్లగొండ డివిజన్‌కు సంబంధించి పదవ తరగతి వసతి గృహ విద్యార్థుల కు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ తరగతుల నిర్వహణపై విద్యార్థులతో పాటు, వార్డెన్లు విస్మయానికి గురయ్యారు. అయితే ఇక్కడ పూర్తిస్థాయి విద్యార్థులు హాజరు కాకుండానే, ప్రత్యేక నిపుణులు లేకుండానే, మోటివేషన్ క్లాస్ నిర్వహించడమే ఇందుకు కారణం.అది కేవలం రెండు గంటల్లోనే ముగించేయడం మరో విశేషం. ఇది ప్రస్తుతం హాస్టల్ వార్డెన్ లలో, విద్యార్థి సంఘ నాయకుల్లో చర్చనీయాంశంగా మారింది. నల్లగొండ డివిజన్‌కు సంబంధించి మునుగోడు, నకిరేకల్, బ్రాహ్మణవెల్లెంల, నల్లగొండ పట్టణంలోని బాలుర, బాలికల హాస్టల్లోని పదవ తరగతి విద్యార్థులు సుమారు 350 కి పైగా వున్నారు.వారెవరు మోటివేషన్ క్లాస్‌కు హాజరుకాకుండానే మోటివేషన్ క్లాస్ నిర్వహించారు.కేవలం మోటివేషన్ క్లాస్ నిర్వహించిన వసతి గృహానికి సంబంధించిన విద్యార్థులను మాత్రమే మోటివేషన్ క్లాస్‌కు రప్పించి క్లాస్ నిర్వహించి, మమా అంటూ కొద్ది సమయానికే ముగించేశారు. విద్యార్థులు హాజరుకాకుండా,



సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌లు లేకుండా మోటివేషన్ క్లాస్ ఏలా నిర్వహిస్తారంటూ విద్యార్థి సంఘ నాయకులు ప్రశ్నిస్తున్నారు. 10వ తరగతి విద్యార్థుల పట్ల సంక్షేమ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పరీక్షల సమయంలో విద్యార్థులు భయాందోళనకు లోన్ అవుతారని, మానసిక ఒత్తిడికి గురవుతారని అలాంటి వారికి ప్రేరణ కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొంటున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల మండిపడుతున్నారు.సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు పట్టింపు లేకపోవడం వల్లే విద్యార్థులు ఆగమైపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ అనేది జిల్లాస్థాయి అధికారికి, డివిజన్ స్థాయి అధికారికి ఎంత మాత్రం లేదని ఆరోపిస్తున్నారు. ఇటీవలే ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో మోటివేషన్ క్లాస్‌ను ఎలా నిర్వహించారో వారికి తెలియదా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌లతో మోటివేషన్ తరగతులను నిర్వహించాలని,విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులను పొంది, ఉత్తమర్యాంకులు సాధించి జిల్లాకు పేరు తెచ్చే విధంగా మోటివేషన్ క్లాసులు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్నాం

శ్రీనివాస్-జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి

పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ప్రేరణ తరగతులను నిర్వహిస్తున్నాం. మంగళవారం నల్లగొండ తో పాటు, మిర్యాలగూడ లోనూ మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. ఒత్తిడి లేకుండా విద్యార్థులు పరీక్షలను ఎలా రాయాలో మోటివేషన్ క్లాసులో చెబుతారు.

విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలి

నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులు జీవితంలో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సరస్వతి హైస్కూల్ ఇంగ్లీష్ మీడియంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను వెలికితీస్తూ ప్రణాళికాబద్ధమైన విద్యను కొనసాగించే విధంగా చూడాలన్నారు.జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన గొప్ప వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ పూజర్ల శంభయ్య మండలవిద్యాధికారి ఎం. నాగయ్య, పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య, ఏవో సురేష్ పాల్గొన్నారు.

వివిధ ఆలయాల కమిటీల ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందుపట్ల గ్రామ శివాలయం, రామాలయం, లక్ష్మీనర్సింహస్వామి ఆలయాల కమిటీలను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శివాలయం చైర్మెన్‌గా కోటగిరి రామకృష్ణ, లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మెన్‌గా మంగినపల్లి వెంకటయ్య, రామాలయం చైర్మెన్‌గా మేడవరపు కిషన్‌రావు ఎన్నికయ్యారు.అదేవిధంగా ఆలయాల ధర్మకర్తలను కూడా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మెన్లను పలువురు నాయకులు, గ్రామస్తులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్గిరెడ్డి రంగారెడ్డి, నాయకులు పుట్ట సత్య నారాయణ, కొప్పు సత్తయ్య కొల్లు నర్సయ్య, బెజవాడ లక్ష్మీనారాయణ, దోరేపల్లి మధు , గంగుల వీరయ్య దిగోజు వెంకటాచారి, నేలపట్ల సైదులు, తాడ్వాయి శేఖర్, నేలపట్ల శంకర్, కోటగిరి నాగరాజు, జిల్లా ప్రవీణ్, సంద్రసంతోష్, పుట్టరాజు, సందీప్, మామిడాల సైదులు పాల్గొన్నారు.

రూ. 51.50 కోట్లతో మున్సిపల్ బడ్జెట్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మున్సిపల్ 2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను మంగళవారం ప్రవేశపెట్టారు. మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో రూ.51 కోట్ల 50 లక్షల 36 వేల అంచనా బడ్జెట్‌ను రూపొందించారు. ఆస్తి పన్నుల ద్వారా 2 కోట్ల 37 లక్షలు, ఇతర పన్నుల ద్వారా 2 కోట్ల 86 లక్షలు, ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా 45 కోట్ల 42 లక్షలు, డిపాజిట్ల ద్వారా మరో 2 లక్షల రూపాయలు అంచనా ఆదాయ బడ్జెట్ను రూపొందించారు. దేవరకొండ మున్సిపల్ సాధారణ ఆదాయం 6 కోట్ల 8 లక్షల 38 వేలు రానున్నట్లు అంచనా వేశారు. పట్టణంలో పన్నుల వసూలతో ఆదాయాన్ని పెంచుకోవాలని సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, మేనేజర్ ప్రశాంతి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రాజబాబు, పద్మ, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజయ్య, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

శివనేనిగూడెం మత్స్య పారిశ్రామికసహకార సంఘం సొసైటీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపల్‌పరిధిలోని శివనేనిగూడెం మత్స్య శాఖ సొసైటీ ఎన్నికలో రెండోసారి అధ్యక్షులుగా నూతి సైదులు ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా మత్స్య శాఖ ఎలక్షన్ అధికారి శరత్‌కుమార్ పర్యవేక్షణలో మంగళవారం జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా నూతి లింగస్వామి ముదిరాజ్,కార్యదర్శులుగా నూతి పెద్దలింగస్వామి ముదిరాజ్, డైరెక్టర్లుగా నూతి రామలింగంముదిరాజ్, నూతి చంద్రయ్యముదిరాజ్, నూతిమహాలింగం ముదిరాజ్, నూతి శ్రీహరి ముదిరాజ్, నూతి అశోక్ ముదిరాజ్, నూతి శ్రీను ముదిరాజ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనకమిటీని శాలువాలు, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షులు నూతి సైదులు మాట్లాడుతూ తనపై నమ్మకముంచి రెండోసారీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేటినుండి ఇంటర్ వార్షిక పరీక్షలు

నవతెలంగాణ-భువనగిరి

నేటినుండి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో మొత్తం 12,549 మంది విద్యార్థులు 30 కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. పరీక్ష కేంద్రాలు. జిల్లాలో 17 మండలాలకుగాని 11 మండలాలలో 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు భువనగిరి 10, భూదాన్ పోచంపల్లి 2, యాదగిరిగుట్ట ఒకటి, రాజాపేట ఒకటి, వలిగొండ రెండు, ఆలేరు రెండు, మోత్కూరు ఒకటి, చౌటుప్పల్ ఐదు, సంస్థాన్ నారాయణపురం రెండు, రామన్నపేట 2,,బొమ్మలరామారం రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఇన్విజీ లెటర్ తో పాటు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు బృందాలను ఏర్పాటు చేశారు. ఇద్దరు డిఈసి నియమించారు. కన్వీనర్‌గా ఇంటర్మీడియట్ మోడల్ అధికారి రమణిని నియమించారు. ఇంటర్మీడియట్ ప్రథమ విద్య సంవత్సరం విద్యార్థులకు ఇప్పటికే ప్రాక్టికల్ పరీక్షలు మొదలయ్యాయి ఈనెల 16వ తేదీన మొదటిసారిగా ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామ్ ను ఏర్పాటు చేశారు. ఈనెల 19న పర్యావరణం పై పరీక్షలు నిర్వహించబడతాయి. కామన్ పరీక్షలు ఫిబ్రవరి 28వ తేదీ నుండి 9 గంటల నుండి 12 వరకు నిర్వహిస్తారు.

రైతులు తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రైతులు సాగులో సాంకేతిక జోడించి తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేసుకోవాలని కలెక్టర్ యస్. వెంకటరావు సూచించారు.అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం కింద జాజిరెడ్డి గూడెం ఎస్‌బీఐ బ్యాంక్ జిల్లాలో మొట్టమొదటిసారి అర్వపల్లి మండలం కొమ్మాలకు చెందిన కుంటి గోర్ల నాగరాజు రైతు కొనుగోలు చేసిన అగ్రి డ్రోన్ ను_ కలెక్టర్ యస్.వెంకటరావు ఎల్‌డీఎంతో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి, మెరుగైన సామర్థ్యం కోసం, పంట దిగుబడిని పెంపొందించడానికి, రైతులకు ప్రయోజనం చేకూర్చే ఖర్చును తగ్గించడంలో అగ్రి డ్రోన్ సహాయపడుతుందని తెలిపారు. వ్యవసాయానికి మరింత టెక్నాలజీని జోడించేందుకు ప్రయత్నాలు చేయడం అభినందనీయమన్నారు.రైతులకు మరింత సులభమయ్యే పద్ధతులను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మందుల పిచికారీలో డ్రోన్ల వినియోగాన్ని.అందుబాటులో తేవడంతో ఖర్చును ఆదా చేయడంతో పాటు మెరుగైన ఉత్పత్తిని పొందడంలో రైతులకు సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్డీఎం బాపూజీ ఎస్బిఐ రీజినల్ మేనేజర్ కే జ్యోతి వై నరసింహారావు బ్యాంక్ మేనేజర్ వి అనిల్ రైతు నాగరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులను కాల్చి చంపుతున్న మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహులు విజ్ఞప్తి చేశారు .చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ(ఎం), రైతుసంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను కాల్పులు జరిపి,చిత్రహింసలకు గురి చేస్తూ దాడులకు, దౌర్జన్యాలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు.వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీవో) నుండి భారత్‌దేశం బయటికి రావాలని డిమాండ్ చేశారు. రైతుల పంటకు కనీస మద్దతుధర విషయంలో భారత ప్రభుత్వాన్ని బలవంతం చేయడంతో పాటు, సబ్సిడీ ప్రయోజనాలను ఉపసంహరించుకోవాలని డబ్ల్యూటీవో ఒత్తిడి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండలఅధ్యక్షులు లడే రాములు, సీపీఐ(ఎం) మండల నాయకులు శీలా రాజయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య వివిధ ప్రజాసంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, మేడి పాపయ్య, అక్కెనపల్లి నాగయ్య, జిట్టస్వామి, చిత్రబోయినగట్టయ్య, ఊడుగు సత్తయ్యమురాల అంజయ్య,కొసనపు సత్తయ్య, లింగయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



ఎంజీయూ డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్‌ల ఫలితాలు విడుదల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని గత డిసెంబర్‌లో నిర్వహించిన డిగ్రీ ఫలితాలను ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఫలితాలు యొక్క వివరాలను కంట్రోలర్ ఎగ్జామినేషన్స్ డా జి ఉపేందర్‌రెడ్డి తెలియజేస్తూ మొదటి సెమిస్టర్ లో మొత్తం 6927 మంది విద్యార్థులు హాజరు కాగా 25.8శాతం ఉత్తీర్ణత సాధించగా, 73.7శాతం ప్రమోట్ అయినట్లు, మూడవ సెమిస్టర్ లో 7,135 హాజరు కాగా 31.9శాతం ఉత్తీర్ణత సాధించి 67.8శాతం ప్రమోట్ అయినట్లు, 9105 మంది విద్యార్థులు హాజరై 31 శాతం ఉత్తీర్ణత సాధించి 68 శాతం మంది విద్యార్థులు ప్రమోట్ అయినట్లు వివరించారు.అదేవిధంగా తమ ఫలితాలపై సందేహం ఉన్న విద్యార్థులు ఒక్కొక్క సబ్జెక్టుకు ?200 రుసుము చెల్లించి మార్చి ఆరవ తారీకు లోపు రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు. రీవాల్యుషన్ కు సంబంధించి సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ ఒకే చలాన్ లో ఏక మొత్తంగా చెల్లించవలసిందిగా తెలిపారు.విద్యార్థులు తమ ఫలితాలను మొబైల్ యాప్ ద్వారా తెలుసుకోవడంతో పాటు రీవాల్యుయేషన్ సైతం సొంతంగా వారే ఈ యాప్ ద్వారా చేసుకునే వెసులుబాటును కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా జి ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ జి లక్ష్మీప్రభ, డాక్టర్ కె ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

పెండింగ్‌కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి

- నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్గొండటౌన్

జిల్లాలో ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్‌నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు.కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు.. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు.అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలన్నారు ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, ఎస్బీ డీఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,దేవరకొండ డీఎస్పీ గిరిబాబు,డీసీఆర్‌బీ డీఎస్పీ సైదా, సైబర్‌క్రైమ్ డీఎస్పీ లక్ష్మి నారాయణ,సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.





నిరుద్యోగులకు అండగా ప్రతీక్ ఫౌండేషన్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నిరుద్యోగ యువతీ, యువకులకు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఫౌండేషన్ సీఈవో ఎంవీ గోనారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు.ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల లైబ్రరీ, జిల్లా కేంద్ర గ్రంథాలయానికి పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలకు ప్రిపేరయ్యే నిరుద్యోగులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.యువత చదువుకుంటూనే ఉద్యోగ అవకాశాలను సాధించుకోని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. కష్టపడి చదువుకుంటే ఉన్నత స్థాయికి వెళ్తారని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పలువురు నిరుద్యోగులు గ్రంథాలయంలో తమకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించాలని కోరారు. విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసే విధంగా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్‌శ్యామ్, అధ్యాపకులు,లైబ్రరీ ఇన్‌చార్జి సుంకరి రాజారాం, జిల్లా కేంద్రగ్రంథాలయ సీనియర్ అసిస్టెంట్ నర్సిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థుల కంప్లైంట్ కాల్ నెంబర్ ఏర్పాటు


నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులకు సమస్యలు, సమాచారం కోసం కంప్లైంట్ కాల్ నెంబర్ 8519942273 ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి రమణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైతే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని G 12 ఇంటర్మీడియట్ కార్యాలయంలో సంప్రదించవచ్చునని తెలిపారు.

ప్రధాన ఫౌంటెన్ సర్కిల్‌ను తొలగించండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని ప్రధాన ఫౌంటెన్ సర్కిల్‌ను పూర్తిగా తొలగించి ప్రయాణికులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పడవ ఆకారంలో నిర్మించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలో మెయిన్‌రోడ్డు వెంబడి జరిగిన రోడ్డు విస్తరణ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం మున్సిపల్ ఈఈ గిలకత్తుల సత్యనారాయణతో కలిసి పద్మానగర్ నుండి ఇనుపాముల జంక్షన్ వరకు నిర్మాణం జరిగిన తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రధానకూడలిలో నిర్మించిన సర్కిల్ ప్రజలకు ఆమోదయోగ్యంగా లేనందున దానిని తొలగించాలని అధికారులను ఆదేశించారు.పద్మానగర్, పన్నాలగూడెం, బస్టాండ్ ప్రాంతాలలో మినీ జంక్షన్లు (చౌరస్తా) ఏర్పాటు చేయాలని సూచించారు.సాయిబాబా దేవాలయం సమీపంలో ఉన్న డ్రయినేజీ,మున్సిఫ్ కోర్టు ఆవరణలో ఉన్న డ్రయినేజీని సరి చేయాలన్నారు. పై ప్రాంతాల నుండి వచ్చే వర్షపు, మురికినీరు సాఫీగా ప్రవహించేలా చూడాలన్నారు.గతంలో స్టేడియంలో నిర్మించిన డ్రయినేజీని తొలగించి మినీ స్టేడియం, 100 పడకల ఆస్పత్రి మధ్యలో డ్రయినేజీని ఏర్పాటు చేసినట్టయితే ఆస్పత్రి డ్రయినేజీలో ఇబ్బందులు ఉండవని సూచించారు.వాసవి కళాశాల పైభాగం నుండి వచ్చే వర్షపు, మురికినీటిని పెద్దచెరువులోకి ప్రవహించేలా ఉన్నా ప్లాన్‌ను సమూలంగా మార్చాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ పెద్దచెరువులోకి డ్రయినేజీ నీరు రాకుండా చూడాలన్నారు.పన్నాలగూడెం ప్రాంతంలో ఎత్తుగా ఉన్న రోడ్డును సరి చేయాలన్నారు.స్థానిక మున్సిఫ్ కోర్టు నుండి ఇనుపాముల బైపాస్ వరకు, గడ్డం లింగయ్య ఆస్పత్రి నుండి వాసవి కళాశాల వరకు నిర్మించిన డ్రయినేజీపై స్లాబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, ఏఈ గౌతమ్‌రాజ్, నాయకులు పూజర్ల శంభయ్య, పన్నాల రాఘవరెడ్డి, బ్రహ్మదేవర రమేష్, నకిరేకంటి ఏసు పాదం, గాజుల సుకన్య, యాసారపు వెంకన్న, పన్నాలశ్రీనివాసరెడ్డి, యాతాకుల అంజయ్య, వేమవరపు నర్సింహులు, సిగశ్రీను, చౌగోని శ్రీను, కొండ జానయ్య ఉప్పల రమేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు, ప్రజా సంఘాలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చలమల్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యాదవ సంఘం అధ్యక్షురాలు గోగు పద్మ, వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి పండుగ స్వామి, డైరెక్టర్లు గోగు మాధవి, శ్రీశైలం యాదవ్, పండుగ స్వామి, ఎర్రబోయిన కిష్టయ్య, మన సాని నరసింహ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లపు రాములు, మాజీ ఎంపీటీసీ బండ పద్మ దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంగిశెట్టి సుదర్శన్, వంగల గోపాల్, పబ్బా వెంకటేష్, రేఖ సైదులు, వంగాల ఉపేందర్, ఆగు సత్యనారాయణ, అక్కనపల్లి నగేష్, బొంత మల్లేష్, పోచబోయిన చిన్న నరసింహ, బట్టు నరసింహ, ఆగు ఎల్లయ్య, ఆగు మల్లికార్జున్, మెడబోయిన కృష్ణ ఉన్నారు.



రథోత్సవంపై లక్ష్మీనరసింహుడు

నవతెలంగాణ-అర్వపల్లి

శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పరిష్కరించుకుని సోమవారం రాత్రి లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవంపై వీధుల్లో భక్తుల మధ్య ఊరేగింపు నిర్వహించారు.స్వామివారి ఆలయంలో నిత్యారాధన అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు పారాయణాయల నరసింహులు కల్యాణమూర్తులు రథోత్సవం పై దివ్యంగా అలంకరించి వీధుల్లో ఊరేగింపు చేశారు స్వామి అమ్మవార్లను గోవింద నామస్మరణలతో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవ వేడుకలు జరిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రథోత్సవ వేడుకల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు మహిళలు భక్తులు హాజరయ్యారు.రథోత్సవం కదా దివ్య అలంకరణలో విద్యుత్ ఏఈ శ్రీకాంత్ దగ్గరుండి చూసుకున్నారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మహేంద్రనాథ్ బందోబస్తు ఏర్పాటు నిర్వహించారు.ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ప్రత్యేక అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధరూర్ యోగానందచార్యులు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింహశ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్‌మండల అధ్యక్షులు మోరపాక సత్యం, శేఖర్, నజీర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు సైదులు,బైరబోయిన మహారాజు, రత్నం, లక్ష్మాజీ, సోమయ్య, కొరపిడత అవిలయ్య, చెనగాని రమేష్, దాసరి సోమయ్య, ఆలయ ప్రధాన అర్చకులు అర్వపల్లి రాంబాబు, పవన్,మాధవ్,ఆలయ ఏఈఓ శ్రీనివాస్‌రెడ్డి, అంక్‌రెడ్డి,యాదగిరి విద్యుత్ సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

జైకేసారంలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని జై కేసారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా ,హెచ్‌ఎంలుగా, కలెక్టర్ డిఈఓ సిఇఓ ఎంఈఓ లుగా విధులు నిర్వహించారు. విద్యార్థులు ఉన్నతాధికారులుగా తమ పాత్రలను చక్కగా నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.భూపాల్ రెడ్డి అన్నారు. బి.సునంద ఏ.అవనిజ విద్యా వాలంటీర్లు బి.అనిత పి.శైలజ పాఠశాలను నడుపుతున్న తీరును చూసి సంబరపడ్డారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విశ్రాంతి ప్రధానోపాధ్యా యులు కే.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గట్టగల ఎల్లయ్య 19వ వర్ధంతి

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని పాము కుంట గ్రామంలో సిపిఐ నాయకులు గట్టగల ఎల్లయ్య 19వ వర్ధంతి నీ మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొల్లూరు రాజా మాట్లాడుతూ ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. పార్టీ అభివృద్ధికి ,సాయిధ పోరాటంలో క్రయశీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఆయన ఆశయాలను ముందు తీసుకోవాలని కోరారు. పేదలకు పక్కా ఇల్లు నిర్మించాలని, భూమిలేని వారికి భూమిని పంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం మూల పోశయ్య జంగా అంజయ్య, రచ్చ నరసింహులు, లక్ష్మీపతి, బాబూరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మార్చి ఒకటిన నర్సింహాస్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మార్చి 1వ తేదీన భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ అలికం లక్ష్మీనారాయణ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళ్యాణ మహెూత్సవానికి సంబంధించిన పత్రికలు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో పాటుగా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వాన పత్రాలు అందజేసినట్లు తెలిపారు. వేద పండితుల చేత కళ్యాణ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, అందుకు పాలకమండలి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు సహకరించాలని కోరారు.

మార్చి ఒకటిన వ్యకాస జిల్లా వర్క్ షాప్



- జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు

నవతెలంగాణ భువనగిరి రూరల్

మార్చి 1వ తేదీన సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్‌ను సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేయాలే కుట్రలో భాగంగా ప్రతి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తు కొత్త కొత్త జీఓలు తెచ్చి కూలీల సంఖ్య తగ్గిస్తూ చేసిన పనులకు వారమారం వేతనాలు ఇవ్వకుండా, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు తగ్గిస్తూ చట్టానికి ఉన్న హక్కులను అన్నింటినీ తొలగిస్తూ కూలీల జీవితాలతో చెలగాటమాడుతున్న పరిస్థితి ఉన్నదని దీనికి వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం, ఇళ్ల స్థలాల కోసం మార్చి 1 నుంచి 20 వరకు జిల్లావ్యాప్తంగా సర్వేలు చేసి తీసుకోబోవు పోరాటాల గురించి ఈ వర్క్ షాప్ లో చర్చిస్తున్నామని ఈ వర్క్ షాప్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ మండల జిల్లా నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.

లోక్‌సభ పోలింగ్‌లో మైక్రోఅబ్జర్వర్ల పాత్ర కీలకం

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో వచ్చే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జరిగే పోలింగ్‌లో మైక్రోఅబ్జర్వర్ల పాత్రకీలకమని ఆదిశగా విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజున పోలింగ్ బూతులలో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని జాగ్రత్తగా పరిశీలించి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. పోలింగ్ బూతులో చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలన చెసుకోవాలని అలాగే పోలింగ్ బూతు లోపల, బయట నిరంతరం సూక్ష్మ పరిశీలన చేస్తుండాలని తెలిపారు. గత శాసన సభ ఎన్నికలలో విధులు సమర్థవంతంగా నిర్వహించారన్నారు.పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మైక్రో అబ్జర్వర్లు జనరల్ అబ్జర్వర్ల ఆధ్వర్యంలో పని చేయాల్సి ఉంటుందని, ప్రతి పోలింగ్ బూతుకు ఒక మైక్రో అబ్జర్వర్ నియమించడం జరుగుతుందని, విధులు నిర్వహించే సమయంలో తప్పకుండ గుర్తింపు కార్డు ధరించి ఉండాలని సూచించారు. పోలింగ్ ముందు రోజే మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఈవీఎంలు అమర్చే విధానాన్ని, మాక్ పోలింగ్ విధానాన్ని, ఓటర్లు ఓటింగ్ చేసే విధానం, అదేవిధంగా పోలింగ్ ఎజెంట్ల నియామకాన్ని క్షుణ్ణంగా పరిశీలన చెయాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ అధికారుల పని విధానాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ బూతులో వెళ్తున్న వారికి ఓటర్ గుర్తింపు కార్డు, ఇతర సమానమైన గుర్తింపు కార్డులు ఉన్నాయా లేదా గమనించాలన్నారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లు చేపట్టే విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్ వివరించారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్,డీఏఓ శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డీఎం బాపూజీ, ఎన్నికల పరివేక్షకులు శ్రీనివాసరాజు,రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్స్ వి.రమేష్,పి వెంకటేశ్వర్లు,సీహెచ్ శ్రీనివాస్, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఆల్డా చైర్మెన్

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎం



రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యల సమక్షంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆల్డా చైర్మెన్ మోతే పిచ్చిరెడ్డి, మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ మోతే పూలమ్మ కాంగ్రెస్ కండువా కప్పుకుని మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. టి రేపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ గడ్డమీది ఆదినారాయణ గౌడ్, కూరేళ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఆండెం సంజీవరెడ్డి మండల పార్టీ యాస లక్ష్మారెడ్డి, ఎంపిపి తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పీటీసీ నరేందర్ గుప్తావైస్ ఎంపీపీ పద్మ పాపయ్య నాయకులు ముద్దసాని సిద్దులు,కందడి అన్నంత రెడ్డి,జన్నాయికోడె నగేష్, ఎర్ర విటల్ రెడ్డి, పోతాగాని మల్లేశం, భాష బోయిన సత్యనారాయణ, ఎండి మౌలానా బండ సాయి తదితరులు పాల్గొన్నారు.

72.52 కోట్లతో మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

- ఆదాయానికి సమానంగా వ్యయం
- మంచినీటి ఎద్దడిని నివారించండి:కౌన్సిలర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ



2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.72.52 కోట్ల బడ్జెట్‌ను మున్సిపల్ సమావేశం ఆమోదం తెలిపింది. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశంలో ఆదాయ, వ్యయాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 72 కోట్ల 52 లక్షల 10 వేలతో ప్రవేశపెట్టి దానికి సమానంగా వ్యయాన్ని చూపించారు. పట్టణంలో సుమారు 22 వేల ఇండ్లు, 2147 వ్యాపార భవనాలు, 1588 మిశ్రమ భవనాలు ఉన్నాయని వీటి ద్వారా 9.33 కోట్లు ఆస్తి పన్ను వసూలు అవుతుందని తెలిపారు. నాన్ టాక్స్ రూపంలో 10.51 కోట్లు ఆదాయం వస్తుందని, డిపాజిట్ల ద్వారా 33 లక్షల రూపాయలు ఆదాయం సమకూరుతుందని మొత్తంగా 20.17 కోట్లు ఆదాయం వస్తున్నట్లు నివేదికలు చూపించారు. దానికి సమానంగా కూడా ఖర్చు అవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా జీతాల కోసం 9.62 కోట్లు, గ్రీనరీ నిర్వహణ కరెంటు, ఇతర చార్జీలు కింద 15.16 కోట్లు ఖర్చు అవుతుందని చూపారు. వీటితోపాటు అదనంగా ప్రతి ఏడాది 1.34 కోట్లు జనరల్ ఫండ్ ద్వారా ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు మున్సిపల్ చైర్మెన్ తిరుమలగిరి భార్గవ్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ తెలిపారు. కాగా ఈ సమావేశంలో రాబోయే వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని పలువురు కౌన్సిలర్లు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతులు కల్పన కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. సభ్యుల సూచన మేరకు వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని దీనికి రాజకీయలతీతంగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



దీర్ఘకాలిక పెండింగ్ కేసులకు పరిష్కారం చూపాలి

- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని గుర్తుతెలియని మృతదేహాలు అసంబంధిత కేసులను త్వరితగతిన చేదించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే సీఐలు, ఎస్సైలను ఆదేశించారు.మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపుఎస్పీ నాగేశ్వరావు, ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనాలతో కలిసి నిర్వహించిన పోలీసు అదికారుల నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.సామాజిక అంశాలు, గంజాయి వల్ల అనర్థాలు, సైబర్‌మోసాల నుండి రక్షణ పొందటం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనివివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆదేశించారు.ప్రజలతో మంచి సంభందాలు కొనసాగించాలని, సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. గంజాయి నివారణ కోసం నిరంతర కృషి చేయాలని గంజాయి నివారణలో ప్రజల భాగస్వామ్యం చేయాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయించాలని చెప్పారు. గంజాయి వల్ల కలిగే అనర్థాలను యువతకు వివరించాలన్నారు. రాబోవు ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అంతా సిద్దంగా ఉండాలని ఎన్నికల బందోబస్తుకు ముందునుండే ప్రణాళిక చేసుకోవాలని పేర్కొన్నారు.నేరెడుచర్ల, మోతే పోలీసుస్టేషన్ల పరిధిలో నమోదైన పోక్సోచట్టం కేసుల్లో గతంలో ఇద్దరు నేరస్తులకు జీవితఖైదు శిక్షలు విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగినదన్నారు.జీవితఖైదు ఉత్తర్వులు అమలైయ్యేలా పని చేసిన కోర్టు కానిస్టేబుళ్లకు, బరోసా సెంటర్ సిబ్బందికి డీజీపీ కార్యాలయం మహిళా రక్షణ విభాగం వారు అందించిన ప్రశంసాపత్రాలను భరోసా సెంటర్ మహిళా ఎస్సై ,ఏఎస్సై సైదాబి, నేరేడుచర్ల పీఎస్ కోర్టు కానిస్టేబుల్ లింగయ్య, మోతేపీఎస్ కానిస్టేబుల్ రవీందర్‌లకు ఎస్పీ అందించారు.ఈనెల 16 వ తేదీన లక్నోలో జరిగిన 67వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ నందు సూర్యాపేట జిల్లా పోలీసు విభాగానికి చెందిన నార్కోటిక్ డాగ్‌రోలెక్స్ ఉత్తమ ప్రతిభ చూపి నార్కోటిక్ పదార్థాల గుర్తింపులో సిల్వర్ మెడల్ గెలిచింది. ఈ సందర్భంగా డాగ్ రోలెక్స్‌కు ఎస్పీ మెడల్ అందించారు. అనంతరం డాగ్ హ్యాండిలర్ సతీష్‌ను, ఇన్‌చార్జి అధికారులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి, ఆర్ఐ నర్సింహ, ఆర్ఎస్సైలు సురేష్, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లుదగ్ధం అయిన ఘటన మండల పరిధిలోని సింగిరెడ్డిగూడెం ఆవాసంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నందన గ్రామానికి చెందిన కడమంచి మల్లయ్య ఇంటిలో కడమంచి కరుణాకర్ అనే వ్యక్తి అయన భార్యతో కలిసి జీవిస్తున్నాడు. అతను పాత ఇనుప సమన్ వ్యాపారం చేస్తుండగా, అతని భార్య ఫ్యాన్సీ ఐటమ్స్ అనగా రోల్డ్ గోల్డ్ వస్తువులు అన్ని జీవనం కొనసాగించేది. మంగళవారం ఉదయం పనులు ముగించుకొని ఎవరి పనులకు వాళ్ళు వెళ్ళగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధమైనట్లు తెలిపారు. ఈ ఇల్లు దగ్ధం సంఘటనలో సుమారు ఒక లక్ష ఇరవై వేల రూపాయల నగదు మంటలలో ఖాళీ బూడిద కాగా, నాలుగు లక్షలకు పైగా ఇంటి సామాగ్రి, టీవీ ఫ్రిడ్జ్ లాంటి అనేక వస్తువులు దగ్ధమైనట్లు తెలిపారు. కాగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ కడమంచి ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు.

కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఆనంద్‌రావుకు ఇవ్వాలి

చిలుకూరు:రిజర్వేషన్లలో భాగంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సీ కావడంతో ఆ పదవిని చిలుకూరు మండలానికి కేటాయించాలని కాంగ్రెస్ చిలుకూరు మండలకమిటీతో పాటు మండలంలోని 17 గ్రామాల ప్రజలు కోరుతున్నారు . మండలంలోని బేత వోలు గ్రామానికి చెందిన రెమిడియాల ఆనందరావు 50ఏండ్లుగా కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీని నమ్ముకుంటూ బలోపేతం చేశారన్నారు.కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తాను ముందుంటున్నారు.30 సంవత్సరాల టీడీపీ పరిపాలన ఉధృతంగా జరుగుతున్న సమయంలో కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలు మారినప్పటికీ నేను పార్టీ కోసమే జీవిస్తానని ఆనాటి నుంచి ఈనాటి వరకు పార్టీలో కొనసాగుతున్నారు.అనంతరం టీఆర్ఎస్ పాలన 10 సంవత్సరాల కాలంలో ఒక దశలో కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి రాదని పలువురు పలు రకాలుగా అనుకున్నప్పటికీ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన బేతవోలు గ్రామంలో అందరూ కాంగ్రెస్‌ను వదిలి టీఆర్ఎస్ పార్టీలో చేరినప్పటికీ ఒంటరి పోరాటం చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తల కోసం పని చేశారు.పార్టీ మీద ఉన్న అభిమానంతో పార్టీలో కొనసాగుతూ వార్డు నెంబర్ స్థాయి నుండి సర్పంచ్ స్థాయి వరకు పదవులను చేపట్టడంతో పాటు ప్రజలకు సేవలందించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య,జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు,వైస్ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు, బేతవోలు సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, జెర్రిపోతులగూడెం సర్పంచ్ నలబోలు సుజాత శ్రీనివాసరెడ్డి లాంటి వాళ్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో, ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డితో మాట్లాడి పదవి ఇప్పించేలా కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

- నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదు

నవతెలంగాణ-రామన్నపేట

ఈ నెల28 నుండి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు రెండు పరీక్ష కేంద్రాలైన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, స్థానిక హిందూ జూనియర్ కళాశాలలో కొనసాగనున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 138, ద్వితీయ సంవత్సరం 151 మంది విద్యార్థులు, హిందూ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 198, ద్వితీయ సంవత్సరం 222 మొత్తం 709 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష కేంద్రాల ప్రాంతంలో 144 సెక్షన్ ను అధికారులు అమలు చేయనున్నారు. ఒక్క నిమిషం నిబంధన అమల్లో ఉంటుందని, నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు పరీక్ష సమయానికి పావుగంట ముందు 8:45 గంటల వరకు కేంద్రాల్లోకి చేరుకోవాలని చీఫ్ సూపర్‌ండెంట్ పరశురాములు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ విజయకుమార్ విద్యార్థులకు సూచిస్తున్నారు.

బస్‌స్టేషన్‌లలో హెల్ప్‌డెస్క్



- డిపో మేనేజర్ వెంకటమ్మ

నార్కట్‌పల్లి:నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ మీడియట్ పరీక్షలు 19.3.2024 వరకు ఉన్నందున పరీక్షలు వ్రాసే విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అన్ని రూట్‌లలో బస్సులు సమయానికి నడిచే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు డిపో మేనేజర్ వెంకటమ్మ పేర్కొన్నారు.మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఎగ్జామ్‌కు వెళ్ళే విద్యార్థులకు బస్సుల సమాచారం తెలియజేసేందుకు అన్ని బస్‌స్టేషన్‌లలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామన్నారు.

ఎంజీయూ ఓఎస్డీగా అల్వాల రవి కొనసాగింపు



నార్కట్‌పల్లి :ఎంజీయూ, ఉపకులపతి యొక్క ప్రత్యేక అధికారిగా ఆచార్య అల్వాల రవి కొనసాగింపు చేస్తూ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య అల్వాల రవి మరొక ఏడాది పాటు ఓఎస్డీగా సేవలందించనున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహించినందుకు ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చేరుకోవాలి

- సెయింట్‌జాన్స్ పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ లక్ష్యాలను చేరుకోవాలని సెయింట్ జాన్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి, కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష కోరారు. మంగళవారం స్థానిక ఆ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు అనేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది ఏళ్లుగా తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత చదువుల కోసం పాఠశాలలను వీడడం బాధగా ఉందన్నారు. కానీ ఉన్నత చదువుల కోసం విద్యార్థులు వెళ్లడం ఎంతో ఆనందం ఇస్తుందని విద్యార్థులు కూడా అనుకున్న లక్ష్యాలు నెరవేర్చుకోవాలని కోరారు. క్రమశిక్షణ, పట్టుదల, బాధ్యతకు మారు పేరుగా విద్యార్థులు నిలవాలన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని నేటి విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. 9వ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ సహకారంతో వందశాతం సీసీరోడ్లు నిర్మిస్తాం

నవతెలంగాణ-పాలకవీడు

జిల్లా మంత్రి, స్థానిక శాసనసభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పాలకవీడు మండలంలోని అన్ని గ్రామాలలో 100 శాతం సీసీరోడ్లు నిర్మిస్తామని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు.మంగళవారం మండలంలోని గుడు గుంట్ల పాలెం గ్రామంలో ఈజీఎస్ నుండి మంజూరైన రూ 10 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణపనులను జెడ్పీటీసీ మాలోత్ బుజ్జి మోతిలాల్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాలకవీడు మండలానికి ఇప్పటికే రూ.3 కోట్లకుపైగా వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కోరిన వెంటనే నిధులు మంజూరీ చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మాలోతు మోతిలాల్‌నాయక్, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, నాయకులు మునగాల భాస్కర్‌రెడ్డి, బోగాల చంద్రారెడ్డి, మునగాల రామాంజునరెడ్డి, దిద్దకుంట్ల రమేష్‌రెడ్డి, మునుగోటి మధు,తదితరులు పాల్గొన్నారు.